
అభ్యుదయం

RNI: TEL TEL /2019/12836

The Pride of Telugu national daily



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో
నియోజక వర్గాల వారిగా
విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263
ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ శుక్రవారం 20-11- 2026 సంపుటి : 6 సంచిక : 272 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00

అణు యుద్ధం రాకూడదు..
స్పష్టం చేసిన రష్యా, చైనా, అమెరికా




- షెన్‌జెన్ త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో ఉమ్మడి ప్రకటన
- అణు యుద్ధంలో ఎవరూ విజయం సాధించలేరని స్పష్టీకరణ
- అణ్వాయుధాల ముప్పు తగ్గింపునకు చర్చలు కొనసాగించాలని నిర్ణయం
- అణ్వాయుధాల విస్తరణను నిరోధించేందుకు మూడు దేశాల అంగీకారం

ఏపీ తీరానికి అక్వాన్ తుపాను ముప్పు..

- పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కొనసాగుతున్న తీవ్ర తుపాను
- గంటకు 13 కి.మీ. వేగంతో ఉత్తర దిశగా పయనం
- శుక్రవారం మధ్యాహ్నం గోపాలపూర్ సమీపంలో తీరం దాటే అవకాశం
- నరసాపురానికి 390 కి.మీ. దూరంలో తుపాను కేంద్రీకృతం
- ఉత్తరాంధ్ర, పరిసర జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

2లో





భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

- తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు
- మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో చేరికల కార్యక్రమం
- గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్ రావు
- భూపాలపల్లిలో బీఆర్ఎస్‌ను మరింత బలోపేతం చేయాలి
- నూతనంగా చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

మీకు ఎంత ఇచ్చినా సరిపోదు..
భారత కార్పొరేట్ దిగ్గజాలపై ప్రధాని ఫైర్



- పన్ను రాయితీల ప్రయోజనాలను ప్రజలకు అందించడంలో కార్పొరేట్ల నిర్లక్ష్యం
- ప్రభుత్వ రాయితీలను తమ జేబుల్లో వేసుకుంటున్నారని ఆగ్రహం
- ఉద్యోగాల కల్పనలో కార్పొరేట్ సంస్థలు విఫలమయ్యాయని విమర్శ
- ఉద్యోగులకు వేతనాలు పెంచడం లేదంటూ తీవ్ర అసంతృప్తి
5. 2014లో 30 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్ను 22 శాతానికి తగ్గింపు
- రూ.12 లక్షల లోపు ఆదాయంపై పన్ను మినహాయింపు కల్పించామని వెల్లడి
- ప్రభుత్వ రాయితీలకు అనుగుణంగా కార్పొరేట్లు బాధ్యతలు నెరవేర్చాలని హితవు
- న్యూఢిల్లీలో ఫిక్కీ సమావేశంలో కార్పొరేట్ దిగ్గజాలపై ప్రధాని మోదీ విమర్శలు

సిద్దిపేట మెడికల్ కాలేజీకి మదన్ మోహన్ పేరు

- నవంబర్ 19 నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక చర్చలు
- సదస్సుకు హాజరైన 3,500 మందికి పైగా రహదారుల రంగ నిపుణులు
- 400 ఎగ్జిబిషన్ స్టాళ్లలో ఆధునిక రహదారి నిర్మాణ సాంకేతికతల ప్రదర్శన
- కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరు
- ఏఐ, డిజిటల్ టెక్నాలజీ, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌పై ప్రత్యేక చర్చలు
- మొత్తం 19 సాంకేతిక సమావేశాలు.. 90వ హైవే రీసెర్చ్ బోర్డ్ సమావేశం
- పాదచారుల భద్రతకు పెద్దపీట.. 'రైట్ టు వాక్'పై ప్రత్యేక ప్యానెల్ చర్చ
- ఆర్ఆర్ఆర్, ఎలివేటెడ్ కారిడార్ల వంటి ప్రాజెక్టులకు ఆధునిక సాంకేతిక తోడ్పాటు

మిగతా 2లో

బిగ్ స్టోరీ

- 2029లో రెండోసారి ఇందిరమ్మ రాజ్యం తీసుకొస్తాం.. 2034 వరకు కాంగ్రెస్ పాలనే కొనసాగుతుంది
- బీఆర్ఎస్ కుటుంబ పాలనపై తీవ్ర విమర్శలు.. కాళేశ్వరం, సాగునీటి ప్రాజెక్టులు, భూముల వ్యవహారాలపై ప్రశ్నలు
- హరీశ్‌రావు ఆస్తుల పెరుగుదలపై సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నలు
- ఉద్యమకారులకు తగిన గుర్తింపు, ఆర్థిక భరోసా కల్పించారా?
- బీఆర్ఎస్ కుటుంబ రాజకీయాలపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



సిద్దిపేట: అభ్యుదయం

సిద్దిపేటలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు కుటుంబ రాజకీయాలపై తీవ్ర విమర్శలు చేశారు. సిద్దిపేట ప్రాంతానికి కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలను గుర్తుచేస్తూ, తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ మంత్రి అనంతుల మదన్ మోహన్ పేరును చరిత్ర నుంచి చెరిపివేసేందుకు గత పాలకులు ప్రయత్నించారని ఆరోపించారు. ఆయన సేవలకు గుర్తింపుగా సిద్దిపేట మెడికల్ కాలేజీకి అనంతుల మదన్ మోహన్ పేరు పెట్టాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహను ఆదేశిస్తున్నట్లు ప్రకటించారు. 1983లో కేసీఆర్‌ను ఓడించి సిద్దిపేటలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఘనత మదన్ మోహన్‌కే దక్కుతుందని సీఎం గుర్తుచేశారు.



వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఐదుగురు మంత్రులు దూరం..!

- మంత్రుల్లో మొదలైన రాజకీయ భవిష్యత్తు పై అంతర్మథనం
- ప్రత్యక్ష ఎన్నికలకు దూరంగా ఉండాలనే ఆలోచనలో ఐదుగురు మంత్రులు?
- రాజకీయాల నుంచి తప్పుకునే యోచనలో తుమ్మల నాగేశ్వరరావు?
- ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయడమే మేలని భావిస్తున్న ఉత్తమ్, కోమటిరెడ్డి?

2 లో

హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ప్రారంభం

నవంబర్ 19 నుంచి 22 వరకు నాలుగు రోజుల పాటు జాతీయ, అంతర్జాతీయ స్థాయి సాంకేతిక చర్చలు

3,500 మందికి పైగా ప్రతినిధులు.. 400 ఎగ్జిబిషన్ స్టాళ్లలో ఆధునిక రహదారి సాంకేతికతల ప్రదర్శన

- రోడ్లు, వంతెనల నిర్మాణానికి రాష్ట్ర బడ్జెట్‌లో రూ.5,677 కోట్ల కేటాయింపు
- తెలంగాణ రహదారుల అభివృద్ధి ప్రణాళికలకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపు
- సదస్సు నిర్వహణలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ
- విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి కొత్త దిశ



హైదరాబాద్, అభ్యుదయం

రహదారుల అభివృద్ధి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సురక్షిత ప్రయాణం, సుస్థిర మౌలిక సదుపాయాలే లక్ష్యంగా 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ (ఐఆర్‌సీ) వార్షిక సదస్సు గురువారం హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ప్రారంభమైంది. నవంబర్ 19 నుంచి 22వ తేదీ వరకు నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సుకు దేశవిదేశాల నుంచి 3,500 మందికి పైగా రహదారుల రంగ నిపుణులు, ఇంజనీర్లు, శాస్త్రవేత్తలు, పరిశోధకులు, విద్యావేత్తలు, కాంట్రాక్టర్లు, ఉన్నతాధికారులు హాజరవుతున్నారు. ఈ సదస్సుకు ముందుగా

మిగతా 2లో

- పాలమూరు ప్రాజెక్టును ఎండబెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం
- కేసీఆర్‌కు ఎక్కడ పేరు వస్తుందోనని ప్రాజెక్టు పనులను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపణ
- ఎల్‌నినో పేరుతో పంటలు వేయొద్దనడం దురదృష్టకరం
- ఆంధ్రాకు లేని ఎల్‌నినో ప్రభావం తెలంగాణకే ఉందా? అని ప్రశ్న
- శ్రీనివాస్‌గౌడ్‌పై భూకబ్జా ఆరోపణలకు ఆధారాలేవి?
- అక్రమ కేసులంటూ కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలపై బీఆర్ఎస్ నేతల ఎదురుదాడి
- మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై బీఆర్ఎస్ నాయకుల విమర్శలు

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రోబోటిక్ శస్త్రచికిత్సలు!



-తొలుత విజయవాడ బోధనాసుపత్రిలో రూ.45 కోట్లతో రోబోటిక్ కేంద్రం ఏర్పాటు
-ఐవీఎఫ్, బోన్ మేరో ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు
-వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

డిసెంబర్ 14న ఢిల్లీలో బీసీ జనభేరి సభ

2లో

- ఓబీసీ కాలం చేర్చాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తాం
- బీసీ హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వంపై జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆగ్రహం
- బీసీలకు న్యాయం చేయకపోతే వచ్చే ఎన్నికల్లో బీజేపీకి రాజకీయంగా బుద్ధి చెబుతాం



హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ప్రారంభం

నవంబర్ 18న సాంకేతిక ప్రదర్శనను ప్రారంభించారు. కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ, తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమక్షంలో ఈ సదస్సు ప్రారంభ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. సుమారు 400 ఎగ్జిబిషన్ స్టాళ్లలో భారతీయ, అంతర్జాతీయ సంస్థలు ఆధునిక రహదారి నిర్మాణ యంత్రాలు, అధునాతన నిర్మాణ సామగ్రి, మౌలిక సదుపాయాల సాంకేతికతలను ప్రదర్శిస్తున్నాయి.

ఆధునిక సాంకేతికతపై విస్తృత చర్చలు

ఈ ఏడాది సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ టెక్నాలజీలు, వాతావరణ మార్పులను తట్టుకునే రహదారి నిర్మాణాలు, గ్రీన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మల్టీమోడల్ రవాణా, ఎలక్ట్రిక్ మొబిలిటీ, రోడ్డు టన్నెల్స్, భూగర్భ నిర్మాణాలపై ప్రత్యేక చర్చలు జరగనున్నాయి. మొత్తం 19 సాంకేతిక సమావేశాలతో పాటు కౌన్సిల్ సమావేశాలు, 90వ హైవే రీసెర్చ్ బోర్డ్ సమావేశం నిర్వహించనున్నారు. రోడ్డు రవాణా రంగంలో కర్బన ఉద్గారాలను తగ్గించే విధానాలు, నూతన హైవే పరిశోధనలపై నిపుణులు తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు.

'రైట్ టు వాక్'కు ప్రత్యేక ప్రాధాన్యత

ఈ సదస్సులో 'రైట్ టు వాక్' (నడిచే హక్కు) అనే అంశంపై నిర్వహించే ప్యానెల్ చర్చ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. పాదచారుల భద్రత, నాణ్యమైన ఫుట్‌పాత్‌ల నిర్మాణం, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగులు సురక్షితంగా రోడ్లు దాటేందుకు అవసరమైన సదుపాయాల కల్పనపై చర్చించనున్నారు. రహదారుల అభివృద్ధిలో వాహనదారులతో పాటు పాదచారుల భద్రతకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలనే సందేశాన్ని ఈ చర్చ ముందుకు తీసుకెళ్లనుంది.

తెలంగాణ రహదారుల అభివృద్ధికి సాంకేతిక తోడ్పాటు

85వ ఐఆర్‌సీ సదస్సు తెలంగాణలో రహదారుల అభివృద్ధికి కొత్త అవకాశాలను అందించనుంది. రాష్ట్రంలో కొనసాగుతున్న రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), హైదరాబాద్--విజయవాడ జాతీయ రహదారి విస్తరణ, హైదరాబాద్ ఎలివేటెడ్ కారిడార్, ఫ్యూచర్ సిటీ--మచిలీపట్నం పోర్ట్ గ్రీన్‌ఫీల్డ్ హైవే, ఎన్‌హెచ్-167 అభివృద్ధి, కరీంనగర్--వరంగల్ హైవే వంటి కీలక ప్రాజెక్టులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగపడనుంది.

2026--27 రాష్ట్ర బడ్జెట్‌లో రోడ్లు, వంతెనల నిర్మాణానికి రూ.5,677 కోట్లు కేటాయించిన నేపథ్యంలో ఈ సదస్సు



ద్వారా లభించే సాంకేతిక పరిజ్ఞానం రాష్ట్ర మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదపడనుంది. ప్రత్యేక తెలంగాణ పెవిలియన్ ద్వారా రాష్ట్రంలో చేపడుతున్న రహదారి ప్రాజెక్టులు, భవిష్యత్తు ప్రణాళికలను జాతీయ, అంతర్జాతీయ ప్రతినిధులకు పరిచయం చేస్తున్నారు.

మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ

85వ ఐఆర్‌సీ సదస్సును హైదరాబాద్‌లో నిర్వహించడంలో రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. సదస్సు ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ ప్రతినిధులకు మెరుగైన వసతులు, ఆతిథ్యం కల్పించాలని అధికారులకు సూచించారు. విజన్ 2047 లక్ష్యంగా తెలంగాణ రహదారుల అభివృద్ధి ప్రణాళికలను జాతీయ స్థాయిలో పరిచయం చేయడానికి ఈ సదస్సును కీలక వేదికగా వినియోగించుకుంటున్నారు.

ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రోబోటిక్ శస్త్రచికిత్సలు!

అమరావతి, అత్యంత ఆధునిక వైద్య సేవలను ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో అందుబాటులోకి తెచ్చేందుకు వైద్యారోగ్య శాఖ పరిశీలిస్తోంది. ముఖ్యంగా కొత్తగా ఐవిఎఫ్ సెంటర్లు, బోన్ మేరో ట్రాన్స్‌ప్లాంట్ కేంద్రాలు, ఇతర అధునిక వైద్య సేవలను విస్తృతం చేసేందుకు రూ. 1,011 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఇందులో ముఖ్యంగా రోబోటిక్ శస్త్రచికిత్సలను బోధనాసుపత్రుల్లో దశలవారీగా ప్రవేశ పెట్టాలని యోచిస్తోంది. తొలిదశలో విజయవాడ ప్రభుత్వ బోధనాసుపత్రిలో రూ.45 కోట్లతో రోబోటిక్ శస్త్రచికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, మలివిడతలో విశాఖ కేజీహెచ్, కర్నూలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రుల్లోనూ రోబోటిక్ విధానాన్ని ప్రవేశపెట్టాలని భావిస్తోంది. మంగళగిరిలోని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన విస్తృత స్థాయి సమీక్షా సమావేశంలో బోధనాసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సదుపాయాల కల్పన, నిర్మాణాల పురోగతి, ఇతర ముఖ్యాంశాలపై మంత్రి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ బోధనాసుపత్రుల్లో రూ.1,011 కోట్లతో అత్యాధునిక వైద్య సేవలు, ప్రత్యేక చికిత్సా కేంద్రాలు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ విష్ణువర్ధన్ వివరించారు.
ప్రభుత్వ ఆసుపత్రుల్లో తొలిసారిగా ఐదు సంతాన సాఫల్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. గుంటూరు, అనంతపురం, విజయనగరం, కాకినాడ, తిరుపతి బోధనాసుపత్రుల్లో వీటిని నెలకొల్పేందుకు రూ.17.50 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేశారు.

డిసెంబర్ 14న ఢిల్లీలో బీసీ జనభేరి సభ

హైదరాబాద్, నవంబర్ 19 (: దేశవ్యాప్తంగా చేపట్టనున్న జాతి జనగణనలో ఓబీసీ కాలాన్ని చేర్చాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 14న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ బీసీ జనభేరి సభ నిర్వహించనున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఈ సభకు కాంగ్రెస్ పార్టీ తరఫున హాజరుకావాలని కోరుతూ టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను బీసీ సంఘాల ప్రతినిధుల బృందం గురువారం గాంధీభవన్‌లో కలిసి ఆహ్వానించింది.

అనంతరం గాంధీభవన్ వద్ద మీడియాతో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల జనాభా లెక్కలు సేకరించకుండా వారి హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. ఓబీసీ ప్రధాని ఉన్నప్పటికీ బీసీలకు న్యాయం జరగడం లేదన్నారు. జాతీయ జనగణనలో ఓబీసీ కాలం చేర్చాలని గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా కోట్లాది మంది బీసీలు డిమాండ్ చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరమన్నారు.

కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల బీసీ సంఘాలను సమన్వయం చేసుకుని, వేలాది మంది బీసీ నాయకులతో కలిసి ఢిల్లీకి వెళ్లనున్నట్లు తెలిపారు. జనగణనలో ఓబీసీ కాలం చేర్చి బీసీ కులాల జనాభాను చట్టబద్ధంగా లెక్కించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.
బీసీలకు న్యాయం చేయని బీజేపీ వైఖరిని ప్రజాక్షేత్రంలో ఎండగడతామని, వచ్చే ఎన్నికల్లో రాజకీయంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి బీసీల డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో బీసీల ఆగ్రహాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని జాజుల శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కుర్మా, బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి. మణి మంజరి సాగర్, బీసీ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ సంఘని మల్లేశ్వర్, బీసీ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు రావుల నరేష్ ప్రజాపతి, బీసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఏ. సంధ్యారాణి, సిద్ధాంతం శ్యామల, గూడూరు భాస్కర్ మేరు, బండి గారి రాజు, ఇంద్రం రజక తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి..

హైదరాబాద్ : మహిళల ఆరోగ్యంపై అవగాహన పెంపొందించి, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (రాజుర్రా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆరోగ్యం, పోషకాహారం, ఆహారపు అలవాట్లు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించనున్నారు.
ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించే రెండో ప్రత్యేక స్వయం సహాయక సంఘాల సమావేశం కు సంబంధించిన శిక్షణ మెటీరియల్‌ను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, రాజుర్రా సీఈఓ దివ్య ఆవిష్కరించారు.
ప్రతి నెలా 4.70 లక్షల మహిళా సంఘాల్లో సమావేశాలు

రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నెలా సుమారు 4 లక్షల 70 వేల మహిళా స్వయం సహాయక సంఘాల్లో ఆరోగ్యంపై ప్రత్యేక సమావేశాలు నిర్వహించనున్నారు.
మహిళలు తమ ఆరోగ్యంపై అవగాహన పెంపొందించుకోవడంతో పాటు కుటుంబ ఆరోగ్యం, పోషకాహారం, పరిశుభ్రతపై సరైన సమాచారాన్ని తెలుసుకునేలా ఈ సమావేశాలను రూపొందించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీకి ఐదుగురు మంత్రులు దూరం..!

హైదరాబాద్, నవంబర్ 19 (డెడ్‌లైన్): తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉన్నప్పటికీ, అధికార పార్టీలోని కొందరు మంత్రులు ఇప్పటి నుంచే తమ రాజకీయ భవిష్యత్తుపై లెక్కలు వేసుకుంటున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఐదుగురు మంత్రులు ప్రత్యక్షంగా పోటీ చేయకూడదనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైతే మళ్లీ భారీగా డబ్బు ఖర్చు చేయాల్సి వస్తుందనే ఆలోచనతో ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టి సారిస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల కంటే ఎంపీ ఎన్నికల్లో పోటీ చేయడమే మేలనే అభిప్రాయంతో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.

మీకు ఎంత ఇచ్చినా సరిపోదు..

భారత కార్పొరేట్ దిగ్గజాలపై ప్రధాని ఫైర్

: ప్రభుత్వం ఇస్తున్న పన్ను రాయితీలను ప్రజలకు చేరకుండా కార్పొరేట్లు తమ జేబుల్లో వేసుకుంటున్నారని ప్రధాని మోదీ మండిపడ్డారు. ఉద్యోగాలను సృష్టించట్లేదని, వేతనాలు పెంచట్లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో నేడు జరిగిన ఫిక్కీ సమావేశంలో ఈ మేరకు ఘాటు వ్యాఖ్యలు చేశారు.2014లో 30 శాతంగా ఉన్న కార్పొరేట్ పన్నును ప్రభుత్వం 2019 నాటికి 22 శాతానికి తగ్గించిందని ప్రధాని గుర్తు చేశారు. అంతేకాకుండా, రూ.12 లక్షల లోపు ఆదాయంపై పన్ను లేకుండా చేశామని అన్నారు. కానీ ప్రభుత్వ చర్యలకు అనుగుణంగా కార్పొరేట్లు తమ వంతు చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. భవిష్యత్తు కూడా ఇలాగే కొనసాగుతుందా? అని నిలదీశారు.

భూపాలపల్లి నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు

హైదరాబాద్, నవంబర్ 19
భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్)లో చేరారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో గురువారం నిర్వహించిన ఈ చేరికల కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ పార్టీల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నూతనంగా పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

ఏపీ తీరానికి అక్వాన్ తుపాను ముప్పు..

విజయవాడ, నవంబర్19: పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపాను 'అక్వాన్' కొనసాగుతోందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ, ఆర్టీజీఎస్ సీఈవో ప్రఖర్ జైన్ వెల్లడించారు. గురువారం విజయవాడలో ఆయన మాట్లాడుతూ.. గత 6 గంటల్లో గంటకు 13 కిలోమీటర్ల వేగంతో ఉత్తర దిశగా ఈ తుపాను పయనిస్తుందని తెలిపారు. నరసాపురానికి 390 కి.మీ., కళింగపట్నానికి 320 కి.మీ. దూరంలో.. అలాగే గోపాల్‌పూర్‌కు 410 కి.మీ., పూరీకి 470 కి.మీ., చెన్నైకి 610 కి.మీ. దూరంలో ఈ తుపాను కేంద్రీకృతమై ఉందని వివరించారు.శుక్రవారం మధ్యాహ్నానికి నరసాపురం - పూరీ మధ్య గోపాల్‌పూర్ సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని అన్నారు. మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దని ఈ సందర్భంగా హెచ్చరించారు. శుక్రవారం ఉత్తరాంధ్ర, పరిసర జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, మన్యం, అల్లూరి,
పోలవరం, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో వర్షం కురుస్తుందని సూచించారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని ఉత్తరాంధ్ర తీర ప్రాంత ప్రజలకు సూచించారు. వ్యవసాయ పనుల్లో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

అణు యుద్ధం రాకూడదు..

స్పష్టం చేసిన రష్యా, చైనా, అమెరికా

చైనాలోని షెన్‌జెన్‌లో గురువారం జరిగిన త్రైపాక్షిక శిఖరాగ్ర సమావేశంలో అమెరికా, రష్యా, చైనా దేశాలు శాంతి దిశగా ఉమ్మడి ప్రకటన చేశాయి. అణ్వాయుధాల ముప్పును తగ్గించడం, ఇంధన సరఫరాలో స్థిరత్వాన్ని కొనసాగించడం, అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు (ఐసీసీ) తన పరిధిని దుర్వినియోగం చేయకుండా చూడడం వంటి అంశాలపై పరస్పర చర్చలు జరపాలని నిర్ణయించాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. 'అణు యుద్ధంలో ఎవరూ విజయం సాధించలేరు.

అలాంటి యుద్ధం ఎప్పటికీ జరగకూడదు' అని మూడు దేశాల అధినేతలు తమ ప్రకటనలో స్పష్టం చేశారు. అణు ముప్పును తగ్గించడం, అణ్వాయుధాల విస్తరణను నిరోధించడానికి చర్చలు కొనసాగించాలని అంగీకరించారు.ఇంధన భద్రతకు సంబంధించి అన్ని దేశాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని శుద్ధి చేసిన పెట్రోలియం ఉత్పత్తుల తయారీ, సరఫరాను పెంచాలని నిర్ణయించారు.
ఇంధన సరఫరాలో స్థిరత్వం ఎంతో ముఖ్యమని పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో శాశ్వత సభ్య దేశాలుగా ఉన్న ఈ మూడు దేశాలు.. మారుతున్న ప్రపంచ సవాళ్లకు సమర్థంగా స్పందించేలా ఐరాసలో సంస్కరణలు చేపట్టాల్సిన
అవసరాన్ని కూడా ప్రస్తావించాయి. అంతర్జాతీయ శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పనిచేయాలని నిర్ణయించాయి

సిద్దిపేటలో మదన్ మోహన్ పేరుతో మెడికల్ కాలేజీ..

కూడా మదన్ మోహనేనని పేర్కొన్నారు. అవకాశం ఇచ్చిన నాయకుడిపైనే పోటీకి దిగడం నమ్మకద్రోహానికి నిదర్శనమంటూ కేసీఆర్‌పై విమర్శలు చేశారు. ఎన్టీఆర్, చంద్రబాబు రాజకీయాల్లోనూ కేసీఆర్ వ్యవహరించిన తీరును ప్రస్తావించారు.

సిద్దిపేట ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రిని చేసే బాధ్యత మాది సిద్దిపేట రాజకీయాలు ఒకే కుటుంబం చుట్టూ తిరగకూడదని సీఎం అన్నారు. మామ తర్వాత అల్లుడు, అల్లుడు తర్వాత బామ్మర్ది అనే విధంగా అధికారం ఒకే కుటుంబంలో కొనసాగాలా? అని

ప్రశ్నించారు. సిద్దిపేట ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని ఎమ్మెల్యేగా గెలిపించాలని, ఆయనకు మంత్రి పదవి కల్పించే బాధ్యత తమదేనని ప్రకటించారు. హరీశ్‌రావు ఆస్తులపై ప్రశ్నలు

మాజీ మంత్రి హరీశ్‌రావు ఆర్థిక పరిస్థితి, ఆస్తులపై సీఎం

పలు ప్రశ్నలు సంధించారు. సోలిపేట రామలింగారెడ్డి కుటుంబ ఆర్థిక పరిస్థితిని ప్రస్తావిస్తూ, ఆయనకు సన్నిహితుడిగా ఉన్న హరీశ్‌రావు వేల కోట్ల ఆస్తులు ఎలా సంపాదించారని ప్రశ్నించారు. జగ్గారెడ్డి అప్పుల్లో కూరుకుపోయారని చెబుతూ, హరీశ్‌రావు

ఆస్తుల పెరుగుదలపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే తెలంగాణ ఉద్యమకారులు పాపారావు, లక్ష్మణ్ పరిస్థితులను ప్రస్తావిస్తూ, ఉద్యమంలో పోరాడిన వారికి తగిన గుర్తింపు, ఆర్థిక భరోసా ఎందుకు లభించలేదని ప్రశ్నించారు.



విూకారాబాద్ జిల్లాలో భారీ అగ్నిప్రమాదం

.. 15 ఎకరాల్లో పంటలు దగ్ధం



విూకారాబాద్, నవంబర్19: జిల్లాలోని పరిగి మండలం లఖ్నాపూర్ సమీపంలో పంట పొలాల్లో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. దీంతో రైతులు వెంటనే స్పందించి.. అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. విూకారాబాద్ నుంచి వచ్చిన ఫైర్ ఇంజన్.. ఈ మంటలను అర్పివేసింది. 15 ఎకరాల్లో మొక్కజొన్న, కంది పంటలు దగ్ధమయ్యాయి. నూర్పిడి చేసి కుప్పగా ఉంచిన కంది పంటతోపాటు మొక్కజొన్న కూడా పూర్తిగా దగ్ధమైంది.

దీంతో అప్పు చేసిన పంటలు వేసిన రైతులు అంజిలయ్య, భేరి నాగరాజు కుటుంబాలు కన్నీరుమున్నీరు అవుతున్నాయి.దాదాపు రూ.12 లక్షల నష్టం వాటిల్లిందని.. తమకు ఆత్మహత్యే శరణ్యమని ఆయా కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. అంజిలయ్య పదెకరాలు, నాగరాజు రెండెకరాలతోపాటు యాదయ్యకు చెందిన మొక్కజోన్న కుప్ప అగ్నికి ఆహుతి అయింది. తమను ఆదుకోవాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. పక్క పొలం నుంచి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయని ప్రత్యక్ష సాక్షులు ఈ సందర్భంగా వెల్లడించారు.

సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన ఏపీ మంత్రి జనార్దన్ రెడ్డి భార్య



నంద్యాల, నవంబర్ 19: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖామంత్రి జనార్దన్ రెడ్డి భార్య ఇందిరా రెడ్డి.. బనగానపల్లి పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో.. రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. కాగా.. ఈ నామినేషన్ కార్యక్రమంలో మంత్రి జనార్దన్ రెడ్డితో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

నామినేషన్ సందర్భంగా మంత్రి సతీమణి ఇందిరా రెడ్డి మీడియాతో మాట్లాడారు. బనగానపల్లి పంచాయతీని అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని.. అందుకే సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో పాల్గొంటున్నానని ఆమె పేర్కొన్నారు. నామినేషన్ అనంతరం ఆమెకు కూటమి నేతలు శుభాకాంక్షలు తెలిపారు. ఆమె విజయం కోసం కూటమి ఎల్లప్పుడూ పాటుపడుతుందని తెలిపారు. కాగా ఈ నామినేషన్ ప్రక్రియలో మంత్రి జనార్దన్ రెడ్డితో పాటు టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ఏపీలో అన్ని పార్టీలకు ఇదే సమస్యా...



ఏపీలో అన్ని పార్టీలకు ఇదే సమస్యా... వార్నింగ్‌లతో సరా..? వైసీపీ, టీడీపీ, జనసేన.. ఈ మూడు పార్టీల అంతర్గత వ్యవహారం చూస్తే.. ఒకింత ఆశ్చర్యం వేస్తుంది. దాదాపు.. ఈ మూడు పార్టీలు అత్యంత కీలకం. అధికారంలోకి వచ్చే విషయంలో ఈ మూడు పార్టీల చుట్టూ ప్రజల ఓటు బ్యాంకు కూడా ముడి పడింది. అయితే.. ఈ మూడు పార్టీల్లోనూ అధినేతలకు – క్షేత్రస్థాయిలో కొందరు నాయకులకు మధ్య విభేదాలు కొనసాగుతున్నాయి. కీలకమైన ఎన్నికల సమయంలో నాయకులు అధిష్టానం చెప్పినట్లు కాకుండా.. తమ తమ ఇష్టానుసారం వ్యవహరిస్తున్నాయి.ఈ నేపథ్యంలో అలాంటి వారిపై చర్యలు ఉంటాయని చెబుతున్నా.. అలా చేయలేక ఇబ్బందిపడుతున్నారు. ూశ్రీంశీ =ష్ణ – వైసీపీలో 'యాక్టింగ్' ఇన్‌ఛార్జ్‌ల మాయాజాలం ? టీడీపీ, వైసీపీ, జనసేన మూడు పార్టీలు కూడా అధిష్టానం మాట వినని, క్రమశిక్షణ తప్పే నాయకులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నారు. ఆయా పార్టీల అధినేతలు తమ వ్యూహాలు, ఎన్నికల అవసరాలకు అనుగుణంగా వేర్వేరు పద్ధతుల్లో హెచ్చరికలు జారీ చేస్తున్నారు. కానీ, పెద్దగా చర్యలు తీసుకునే పరిస్థితి అయితే కనిపించడం లేదు. అధికారంలో ఉన్నందున కూటమి సమన్వయం, ప్రభుత్వ ప్రతిష్ట దెబ్బతినకుండా చూడాలని టీడీపీ,జనసేన ప్రయత్నిస్తున్నాయి. ూశ్రీంశీ =ష్ణ – వైసీపీలో రోజాకు సెగ పెడుతోందెవరు... ? ూఒజవతీఅంవఎవత్ ఇటీవలి స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కూటమి అభ్యర్థులకు వ్యతిరేకంగా బరిలోకి దిగిన రెబల్ అభ్యర్థుల విషయాన్ని తీసుకుంటే.. కొందరిపై చర్యలు తీసుకున్నా.. తర్వాత.. వెనక్కి తగ్గిన పరిస్థితి ఉంది. తప్పు చేస్తే సహించేది లేదని బహిరంగంగానే హెచ్చరిస్తూ చర్యలు తీసుకుంటున్నామని అంటున్నా.. మరోవైపు నాయకుల విషయంపై బెంగా కొనసాగుతోంది. ఇదే పరిస్థితి వైసీపీలోనూ ఉంది. ఒకప్పుడు తన మాటకు ఎదురు చెప్పిన వారిని వెంటనే బయటకు పంపేసిన పరిస్థితి జగన్ అవలంభించారు.

'కాక్రోచ్ జనతా పార్టీ' గప్‌చుప్ అయిందా?

కాక్రోచ్ జనతా పార్టీ గప్‌చుప్ అయిందా? వ్యూహం మార్చిందా? సీజేపీ అడుగులు ఎటువైపు! నీట్ పేపర్ లీకేజీ ఉదంతంపై ఉద్యమించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి, కేంద్ర విద్యామంత్రి రాజీనామాకు కారణమైన జెన్-జీ యువత సారథ్యంలోని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)లో స్తబ్దత నెలకొందా? సీజేఐ సూర్యకాంత్ చేసిన ఒకే ఒక వ్యాఖ్యను ఆసరాగా చేసుకుని సోషల్ మీడియా తుఫానులా పుట్టుకొచ్చిన సీజేపీ రెండు భారీ పోరాటాల తర్వాత అకస్మాత్తుగా మౌనం దాల్చడంపై ప్రస్తుతం రాజకీయ, సామాజిక వర్గాల్లో విస్తృత చర్చ జరుగుతోంది. ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ ఉక్కుపాదం, అరెస్టులు, కోర్టు ఆంక్షల నేపథ్యంలో సీజేపీ వెనక్కి తగ్గిందా? లేక సరికొత్త వ్యూహంతో ముందుకు వెళ్తోందా అన్నదే ప్రస్తుతం హాట్ టాపిక్ అవుతోంది. – ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్.. ప్రపంచ గతి మార్చగలిగే ముగ్గురి ముచ్చట.. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) ప్రక్రియ పేరిట ఓటర్ల జాబితా నుండి లక్షలాది పేర్లను తొలగించడాన్ని నిరసిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్‌తో సీజేపీ గత నెలలో ఢిల్లీ వేదికగా భారీ ఆందోళనలకు పిలుపునిచ్చింది. అయితే, ఢిల్లీ పోలీసులు జంతర్ మంతర్‌ను నిరసన స్థలంగా డీ-నోటిపై చేస్తూ కఠిన ఆంక్షలు విధించారు. అక్టోబర్ 13న ప్రభుత్వ నిషేధాజ్ఞలను ధిక్కరించి అక్కడ నిరసనకు దిగిన సీజేపీ ముఖ్య నేతలు సౌరభ్ దాస్, అశుతోష్ రంకా, అజింక్యా షిండేను పోలీసులు అరెస్టు చేశారు. అజింక్యా షిండేను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేయగా, సౌరభ్ దాస్, అశుతోష్ రంకాను జ్యుడీషియల్ కస్టడీ నిమిత్తం తిహార్ జైలుకు తరలించారు. అనంతరం, అక్టోబర్ 21న షరతులతో కూడిన బెయిల్‌పై విడుదలయ్యారు. అయితే ఆ తర్వాత సీజేపీ నేతలు ఢిల్లీలో కనిపించలేదని అంటున్నారు. స్టాలిన్‌ను ఓడించిన జెయింట్ కిల్లర్.. టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు కన్నుమూత ఒకవైపు పోలీసుల నిర్బంధం కొనసాగుతుండగానే, మరోవైపు సీజేపీకి న్యాయపరమైన చిక్కులు ఎదురవడంతో నిరసనల కార్యక్రమాలకు తాత్కాలిక విరామం ప్రకటించారా? అనే చర్చ జరుగుతోంది. దీపావళి, ఇతర పండుగల సీజన్‌లో సెంట్రల్ ఢిల్లీ, జంతర్ మంతర్, రాంలీలా మైదాన్ పరిసరాల్లో జరుగుతున్న ఆందోళనల వల్ల తమ వ్యాపారాలు దెబ్బతిని రోజుకు కోట్లాది రూపాయలు నష్టపోతున్నామని ఢిల్లీ కిరాణా కమిటీ, వ్యాపార సంఘాలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ పిటిషన్‌ను విచారించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం, సవరించిన పిటిషన్‌ను రికార్డులోకి తీసుకుంటూ నవంబర్ 18న కాంగ్రెస్,



ఆమ్ ఆద్మీ పార్టీతో పాటు సీజేపీకి నోటీసులు జారీ చేసింది. నిరసన తెలిపే హక్కుతో పాటు సామాన్యులు, వ్యాపారుల జీవనోపాధి హక్కులను కూడా సమతుల్యం చేయాల్సి ఉందని పేర్కొన్న ధర్మాసనం, తదుపరి విచారణను నవంబర్ 27కు వాయిదా వేసింది. ూశ్రీంశీ =ష్ణ – వైసీపీలో రోజాకు సెగ పెడుతోందెవరు... ? సోషల్ మీడియాలో కనిపించని హడావుడి.. కారణమిదే! ప్రారంభంలో ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (శ) వేదికలపై మిలియన్ల కొద్దీ ఫాలోవర్లతో దూసుకు పోయిన సీజేపీ, ఇప్పుడు డిజిటల్ వేదికలపై పెద్దగా కనిపించకపోవడం చర్చకు తావిస్తోంది. ప్రభుత్వ చట్టపరమైన అభ్యర్థనల మేరకు భారత్‌లో సీజేపీ అధికారిక 'ఎక్స్' ఖాతాపై ఆంక్షలు విధించారు.

ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్.. ప్రపంచ గతి మార్చగలిగే ముగ్గురి ముచ్చట..

ట్రంప్, పుతిన్, జిన్‌పింగ్.. ప్రపంచ గతి మార్చగలిగే ముగ్గురి ముచ్చట.. అంతర్జాతీయ రాజకీయాలు ఎప్పుడు ఏ మలుపు తిరుగుతుందో ఊహించడం కష్టం. నిన్నటిదాకా ఒకరిపై ఒకరు కత్తులు దూసుకుంటూ ఆంక్షల కొరడా ఝుళిపించుకున్న అగ్రరాజ్యాల అధినేతలు.. నేడు ఒకే టేబుల్‌పై కూర్చుని చిరునవ్వులు చిందిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్.. ఈ త్రిమూర్తులు ఒకే వేదికపై కలవడంతో యావత్ ప్రపంచం దృష్టి ఇప్పుడు చైనాలోని షెన్‌జెన్ నగరంపైనే నిలిచింది. ట్రంప్ మీడియాతో మాట్లాడుతుండగా.. 'షాల్ వుయ్ మూవ్?' అన్న మోదీ! ఆసియా పసిఫిక్ ఆర్థిక సహకార సదస్సు (ఏపీఈసీ) నేపథ్యంలో నవంబర్ 19న షెన్‌జెన్‌లో ఈ అరుదైన త్రైపాక్షిక భేటీ ప్రారంభమైంది. మూడు దేశాల అధినేతలు ఇలా ముఖాముఖి కూర్చుని చర్చలు జరపడం చరిత్రలో ఇదే తొలిసారి. అణ్వాయుధాల నియంత్రణ, ఉక్రెయిన్ యుద్ధం, ఇరాన్ సంక్షోభం, అంతర్జాతీయ భద్రత వంటి కీలక అంశాలు వీరి చర్చల అజెండాలో ఉన్నాయి. ఒకవైపు అగ్రరాజ్యం అమెరికా ఆధిపత్య దాహం.. మరోవైపు రష్యా సైనిక బలం..



ఇంకోవైపు చైనా ఆర్థిక శక్తి.. ఈ మూడు శక్తులు ఒకే చోట చేరడం వెనుక లోతైన రాజకీయ సమీకరణాలు ఉన్నాయి. డొనాల్డ్ ట్రంప్ అభిప్రాయం ప్రకారం.. సంప్రదింపులు లేకుండా ఏ సమస్యనూ పరిష్కరించలేం. ఇన్నాళ్లూ హెచ్చరికలు.. ఆంక్షలు.. ఆయుధాల పోటీతో కాలం గడిపిన నేతలు.. ఇప్పుడు ఎదురెదురుగా కూర్చుని మాట్లాడుకోవడం ఉత్తమమని ఆయన భావిస్తున్నారు. మరోవైపు ప్రపంచ శాంతి.. స్థిరత్వం కోసం ప్రధాన శక్తులు కలిసి పనిచేయాలనే బాధ్యత తమపై ఉందని జిన్‌పింగ్, పుతిన్ వాదిస్తున్నారు.ప్రపంచంలో ఎక్కడ యుద్ధ మేఘాలు కమ్ముకున్నా.. ఎక్కడ అణ్వాయుధాల ముప్పు పొంచి ఉన్నా.. ఎక్కడ దేశాల మధ్య ఆధిపత్య పోరు నడుస్తున్నా.. ప్రత్యక్షంగానో పరోక్షంగానో ఈ మూడు దేశాల పాత్ర కనిపిస్తూనే ఉంటుంది. ఆయుధాలను తయారు చేసి.. విక్రయించి.. ఉద్రిక్తతలను పెంచడంలో ముందుండే ఈ అగ్రరాజ్యాలే.. ఇప్పుడు ప్రపంచ శాంతి.. అణ్వాయుధాల తగ్గింపు గురించి ప్రవచనాలు చెబుతుండటం విశేషం. ఇది నిజంగానే శాంతి స్థాపన కోసం జరుగుతున్న ప్రయత్నమా... లేక తమ తమ ప్రయోజనాలకు అనుగుణంగా ప్రపంచాన్ని పంచుకునే కొత్త రాజకీయ చదరంగమా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

వైసీపీలో రోజాకు సెగ పెడుతోందెవరు... ?

వైసీపీలో రోజాకు సెగ పెడుతోందెవరు... ? ముందు లీడర్‌గా.. తర్వాత స్టేట్ లీడర్‌గా ఎదగాలన్న ఆశ ఖచ్చితంగా అందరికీ ఉంటుంది. ఈ విషయంలో మంత్రి పదవులు కీలకంగా మారతాయి. ఇలా ఆలోచించిన మాజీ మంత్రి వైసీపీ నాయకురాలు రోజా కూడా మంత్రి అయ్యారు. రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందారు. అయితే.. గత ఎన్నికల్లో కూటమి హవా నేపథ్యంలో ఆమె పరాజయం పాలయ్యారు. మళ్లీ రియాల్టీ షోలు చేస్తున్నారు. ఇదే సమయంలో అడపా దడపా రాజకీయాలు చేస్తూ.. వచ్చిన ప్రతిసారీ వేడెక్కిస్తున్నారు."అయ్యా మీ రూ.1000 తీసుకోండి".. బ్యాలెట్ బాక్స్‌లో నోట్లు, లేఖ వేసిన ఓటరు! నగరిలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా మాజీ మంత్రి ఆర్‌కే రోజా వ్యవహారం, అలాగే ఆమె సొంత పార్టీ కార్యకర్త పై ప్రవర్తించిన తీరుపై ఇటీవల తీవ్ర వివాదం చెలరేగింది. చిత్తూరు జిల్లా విజయపురం మండలం ఇల్లత్తూరు ఎంపీటీసీ స్థానంలో వైసీపీ అభ్యర్థి గెలిచినా, అధికారులు ఉద్దేశపూర్వకంగా టీడీపీ అభ్యర్థి గెలిచినట్లు ప్రకటించారని ఆరోపిస్తూ రోజా కౌంటింగ్ కేంద్రం వద్ద ఆందోళనకు దిగారు. ఆందోళన సమయంలో కారులో కూర్చు ని నినాదాలు చేశారు. ఈ వ్యవహారం పెనుదుమారం రేపింది. ూశ్రీంశీ =ష్ణ – ఓటువేయలేదుగా.. నా డబ్బులు నాకివ్వండి.. వైసీపీ అభ్యర్థి 'రివర్స్



వసూళ్లు' వైరల్ ూఒజవతీఅంవఎవత్ ఆ సమయంలో రోజా కన్నీరు కూడా పెట్టుకున్నారు. ఈ సమయంలో రోజాకు వెనుక సీట్లో ఉన్న వ్యక్తిగత సిబ్బంది నీళ్ల బాటిల్ అందిం చారు.

ఆ నీళ్లు పొరపాటున తనపై పడటంతో సహనం కోల్పోయిన రోజా, ఆ వాటర్ బాటిల్‌తోనే అతడిపై దాడికి ప్రయత్నించడం, కొట్టడం వీడియోల్లో వైరల్ అయింది. అనంతరం పోలీసులు ఎస్కార్టుగా ఉండి.. ఆమెను ఇంటి వద్ద దిగబెట్టి వచ్చారు. ఇదంతా ఇప్పుడు ఎందుకంటే.. వైసీపీలోనే ఓ వర్గం నాయకులు రోజాను వ్యతిరేకిస్తున్న విషయం తాజాగ వెలుగు చూసింది. పైగా.. వారంతా అంతర్గతంగా ఆమెకు వ్యతిరేకంగా చక్రం తిప్పారని అంటున్నారు. – అప్పుడు వైనాట్ కుప్పం...ఇపుడు వై నాట్ పులివెందుల ! ఎఎ ఇంతకీ విషయం ఏంటంటే.. రోజా.. చిత్తూరు జిల్లాపైపట్టుకోసం ప్రయత్నాలు చేస్తున్నారట. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో కీలక నేతగా ఉన్న కొందరు ఓ నాయకుడు మైనస్ కావడం, వారి చుట్టూ కేసుల ముసురుకున్న క్రమంలో రోజా ఆ స్థానాన్ని భర్తీ చేయాలని భావిస్తున్నారని పెద్ద చర్చ సాగుతోంది. ఈ క్రమంలోనే ఆమెతన హవాను పెంచు కునే ప్రయత్నాలు చేశారు. కానీ, పార్టీలో ఆమెను వ్యతిరేకించే వర్గాలు పెరుగుతున్నాయి. దీంతో రోజా హవాకు వ్యతిరేకంగా పార్టీలోనే కొందరు కీలక నేతలు అడ్డంకులు సృష్టిస్తున్నారని.. తనను రాజకీయంగా సొంత నేతలే ఇబ్బందులకు గురి చేస్తున్నారని రోజా అంతర్గత చర్చల్లో వ్యాఖ్యానించినట్లు గుప్పుమంది.

ఖేలో ఇండియా క్రీడలకు హనుమకొండ ముస్తాబు

జేఎన్ఎస్ స్టేడియంలో డిసెంబర్ 18 నుంచి 21 వరకు అథ్లెటిక్స్ పోటీలు

అభివృద్ధి పనులు గడువులోగా పూర్తి చేయాలి

స్టేడియాన్ని పరిశీలించిన కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ, నవంబర్ 19 జాతీయస్థాయి ఖేలో ఇండియా యూత్ గేమ్స్--2026 అథ్లెటిక్స్ పోటీలకు ఆతిథ్యమివ్వనున్న జేఎన్ఎస్ స్టేడియంలో అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. గురువారం స్టేడియాన్ని సందర్శించిన ఆమె పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పెండింగ్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

స్టేడియం గ్యాలరీలకు ఆకర్షణీయమైన రంగులు వేయాలని, ఖేలో ఇండియా లోగోను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గ్యాలరీల రంగులు, స్టేడియం సుందరీకరణ, లోగో ఏర్పాటుకు సంబంధించిన పనుల వివరాలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కొత్త ప్రశాంత్‌ను అడిగి తెలుసుకున్నారు. స్టేడియం పరిసరాల అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ వెంకన్నతో సమీక్షించారు.

నాలుగు రోజులపాటు అథ్లెటిక్స్ పోటీలు

ఎనిమిదో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో భాగంగా డిసెంబర్ 18 నుంచి 21 వరకు జేఎన్ఎస్ స్టేడియంలో అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి క్రీడాకారులు, కోచ్‌లు, అధికారులు, సాంకేతిక బృందాల సభ్యులు కలిపి సుమారు 1,500 మంది హాజరుకానున్నారు.

క్రీడాకారులకు తాగునీరు, వసతి, భోజనం, రవాణా సదుపాయాలు కల్పించడంతో పాటు పారిశుద్ధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య సేవలు, భద్రతకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్టేడియంలో వైద్య బృందాలు, అంబులెన్సులను అందుబాటులో ఉంచనున్నారు. పోలీసు బందోబస్తుతో పాటు ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టనున్నారు.

జీడబ్ల్యూఎంసీ, రోడ్లు భవనాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, పోలీసు, క్రీడా శాఖల సమన్వయంతో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. స్టేడియం పరిశీలనలో కమిషనర్ వెంకన్న, జిల్లా క్రీడాభివృద్ధి అధికారి కొత్త ప్రశాంత్, రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కుడా అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

- ఇన్నర్ రింగ్ రోడ్డుకు మిగిలిన భూసేకరణ త్వరగా పూర్తి చేయాలి
- వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణంలో నాణ్యత పాటించాలి
- కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సమీక్ష



హనుమకొండ, నవంబర్ 19 -- కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కుడా చైర్‌పర్సన్ గుండు సుధారాణి అధికారులకు సూచించారు. గురువారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణం, కాజీపేట రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్వోబీ), భూసేకరణ పురోగతిపై కుడా, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో చర్చించారు.

ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించి మిగిలిన భూసేకరణను త్వరగా పూర్తి చేయాలని సుధారాణి సూచించారు. వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ రెవెన్యూ అధికారులకు సూచించారు. వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనుల్లో వేగం పెంచేందుకు అదనంగా కార్మికులను నియమించాలని నిర్మాణ సంస్థల ప్రతినిధులకు సూచించారు.సమావేశంలో కుడా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాధాభాయి, హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, ముఖ్య ప్రణాళిక అధికారి అజిత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ భీమ్‌రావు, తహసీల్దార్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ట్రంప్‌కు డెమోక్రాట్ల తొలి దెబ్బ..



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి మధ్యంతర ఎన్నికల ఫలితాలు కొత్త సవాళ్లు విసురుతున్నాయి. ఇప్పటికే ప్రతినిధుల సభ, సెనేట్‌లో మెజారిటీ కోల్పోయిన రిపబ్లికన్ పార్టీకి ఇప్పుడు కీలక పదవుల భర్తీ విషయంలోనూ చిక్కులు ఎదురుకానున్నాయి. ఈ పరిణామాల మధ్య అమెరికా నేషనల్ సైబర్ డైరెక్టర్ సీన్ కైర్‌క్రాస్ తన పదవి నుంచి తప్పుకోవడం సంచలనంగా మారింది. తొలుత ఆయన స్వచ్ఛందంగా వైదొలుగుతున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, అనంతరం ట్రంప్ ఆయనను తొలగించినట్లు వైట్‌హౌస్‌కు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. దీంతో ట్రంప్ ప్రభుత్వంలో నాయకత్వ మార్పులు, అధికార సమీకరణాలపై చర్చ మొదలైంది.

నవంబర్ 3న జరిగిన అమెరికా మధ్యంతర ఎన్నికల్లో డెమోక్రాట్లు విజయం సాధించి ప్రతినిధుల సభతో పాటు సెనేట్‌లోనూ మెజారిటీ సాధించారు. దీంతో జనవరిలో కొత్త కాంగ్రెస్ కొలువుదీరిన తర్వాత ట్రంప్ ప్రభుత్వానికి పార్లమెంటరీ స్థాయిలో సవాళ్లు పెరగనున్నాయి. ముఖ్యంగా కీలక ప్రభుత్వ పదవులకు అధ్యక్షుడు ప్రతిపాదించే అభ్యర్థులకు సెనేట్ ఆమోదం తప్పనిసరి. ఈ నేపథ్యంలోనే నేషనల్ సైబర్ డైరెక్టర్ పదవికి కొత్త వ్యక్తిని నియమించడం ట్రంప్ ప్రభుత్వానికి అత్యంత కీలకంగా మారింది. డెమోక్రాట్లు సెనేట్‌పై పట్టు సాధించేలోపే కొత్త అధిపతికి ఆమోదం పొందాలనే ఉద్దేశంతో కైర్‌క్రాస్ ముందుగానే వైదొలగాలని నిర్ణయించుకున్నట్లు తొలుత యాక్సియోస్ కథనం వెల్లడించింది.

ట్రంప్ అసంతృప్తే కారణమా?

అయితే ఈ పరిణామంపై మరో ఆసక్తికరమైన సమాచారం వెలుగులోకి వచ్చింది. కైర్‌క్రాస్‌కు ఈ పదవిని నిర్వహించేందుకు తగిన అర్హతలు లేవని ట్రంప్ భావించినట్లు వైట్‌హౌస్‌కు సన్నిహితంగా ఉన్న వ్యక్తి ఏఎఫ్‌పీకి వెల్లడించారు. ఆయనను తొలగించాలన్న నిర్ణయానికి ట్రంప్ పూర్తి మద్దతు తెలిపినట్లు పేర్కొన్నారు. ఇటీవల అమెరికాలో విమానయానం, బ్యాంకింగ్, మైక్రోసాఫ్ట్ సేవలు, జాతీయ భద్రతా వ్యవస్థలకు సంబంధించిన కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లలో వరుస సాంకేతిక అంతరాయాలు ఏర్పడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వ సైబర్ భద్రతా వ్యవస్థపై విమర్శలు, ప్రశ్నలు పెరిగాయి. అదే సమయంలో సైబర్ విభాగంలో కీలక మార్పు చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

కిర్‌స్టెన్ దేవిస్‌కు బాధ్యతలు..

కైర్‌క్రాస్ స్థానంలో రక్షణ శాఖ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కిర్‌స్టెన్ దేవిస్ తాత్కాలికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఆమెకు సంబంధిత రంగంలో మెరుగైన అర్హతలు ఉన్నాయని, ఇప్పటికే సెనేట్ ఆమోదం కూడా పొందారని అధికారులు తెలిపారు. అయితే శాశ్వత నేషనల్ సైబర్ డైరెక్టర్ నియామకానికి సెనేట్ ఆమోదం అవసరం. జనవరి నుంచి సెనేట్ డెమోక్రాట్ల ఆధీనంలోకి వెళ్లనున్న నేపథ్యంలో ట్రంప్ ప్రతిపాదించే అభ్యర్థి ఆమోదం పొందడం కీలకంగా మారనుంది.

ట్రంప్‌కు ముందున్న సవాళ్లు ఇవే..

సైబర్ డైరెక్టర్ నిష్క్రమణ ఒక్కటే కాదు.. ట్రంప్ ప్రభుత్వానికి మరికొన్ని కీలక నియామకాల విషయంలోనూ సవాళ్లు ఎదురవుతున్నాయి. సైబర్ సెక్యూరిటీ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెక్యూరిటీ ఏజెన్సీ (జఅూూ) అధిపతిగా ట్రంప్ ప్రతిపాదించిన మైఖేల్ లోసాపియో నియామకం కూడా సెనేట్‌లో ప్రశ్నలను ఎదుర్కొంటోంది. జనవరి నుంచి డెమోక్రాట్ల చేతికి సెనేట్ పగ్గాలు వెళ్లనున్న నేపథ్యంలో ట్రంప్ ప్రతిపాదించే కీలక నియామకాలపై వారి వైఖరి ఎలా ఉండబోతోందన్నది ఆసక్తికరంగా మారింది. ప్రభుత్వ విధానాలపై పర్యవేక్షణ, విచారణలు, నిధుల కేటాయింపులు వంటి అంశాల్లోనూ కొత్త కాంగ్రెస్‌తో ట్రంప్‌కు సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. మొత్తానికి.. మధ్యంతర ఎన్నికల్లో ఎదురైన పరాజయం తర్వాత ట్రంప్ ప్రభుత్వంలో కీలక మార్పులు మొదలయ్యాయి.

వేయి స్తంభాల ఆలయ విస్తరణకు సహకరించాలి

భూసేకరణపై ఇళ్ల యజమానులతో కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ సమావేశం



హనుమకొండ, నవంబర్ 19 చారిత్రక వేయి స్తంభాల ఆలయ ఆవరణ విస్తరణకు చేపట్టిన భూసేకరణ ప్రక్రియకు ఇళ్ల యజమానులు సహకరించాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు. గురువారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, ఇళ్ల యజమానులతో ఆమె సమావేశమయ్యారు.పురావస్తు ప్రాధాన్యం కలిగిన వేయి స్తంభాల ఆలయ ఆవరణను విస్తరించి, పరిసరాలను అభివృద్ధి చేసేందుకు భూసేకరణ చేపట్టినట్లు కలెక్టర్ వివరించారు. చారిత్రక కట్టడం అభివృద్ధికి ఆవరణ విస్తరణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.సమావేశంలో అదనపు కలెక్టర్ ఎన్. రవి, కుడా డిప్యూటీ కలెక్టర్, కుడా పీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల22న మేడారంలోజరిగే ఉద్యమకారుల సమావేశాన్ని విజయవంతం చేయాలి

చలో మేడారం పోస్టర్ ను ఆవిష్కరించిన ఫోరంరాష్ట్ర కార్యదర్శి మండల.



భూపాలపల్లిపోరు గడ్డ మేడారంలో ఈనెల 22న జరిగే తెలంగాణ రాష్ట్రస్థాయి ఉద్యమకారుల ఫోరం సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆ ఫోరం రాష్ట్ర కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ మేరకు భూపాలపల్లిలో గురువారం ఫోరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పొన్నం రవి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన ఫోరంరాష్ట్ర కార్యదర్శి మండల రవీందర్ రెడ్డి చలో మేడారం పోస్టర్ను ఆవిష్కరించారు.

ఆ తర్వాతజరిగిన సమావేశంలో ఉద్యమకారుల హక్కులు, ఆత్మగౌరవం, తెలంగాణ పునర్ నిర్మాణం ,స్థానిక సంస్థల లో 20% ఉద్యమకారులకు సీట్లు కేటాయించడానికి ఉద్యమించాలనే తీర్మానాలనుప్రవేశ పెట్టడం జరుగుతుందన్నారు. కేశవరావు ఆధ్వర్యంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ఉద్యమించాలని, గుర్తింపు కార్డుల విషయంగా కాలయాపన చేయరాద న్నారు.ఆదివాసీ హక్కుల కోసం పోరాటం చేసిన వీరవనితలు వనదేవతల అడ్డ మేడారం గడ్డపై ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయకమ నివక్తలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజినీకాంత్,నియోజకవర్గ కన్వీనర్ పైడిపల్లి రమేష్ నాయకులు తాటి వెంకన్న, చెరుకు తోట శ్రీరాములు, కేతరాజు సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

తగేదే లేదు.. బదిలీలు కొతకాదు

హైదరాబాద్: 'బదిలీలు నాకు కొత్తేమీ కాదు. ఎక్కడ పోస్టింగ్ ఇచ్చినా వెనుకాడేది లేదు.. తగ్గేదే లేదు. అదే స్పీడ్.. అంతే హార్డ్‌వర్క్, కమిట్మెంట్‌తో పనిచేస్తాను'అని అగ్నిమాపకశాఖ డీజీ వీసీ సజ్జనర్ అన్నారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ నుంచి అగ్నిమాపకశాఖ డీజీగా, ఎస్పీఎఫ్ డీజీగా బదిలీ అయిన సజ్జనర్ గురువారం నానక్‌రాంగూడలోని అగ్నిమాపకశాఖ కేంద్ర కార్యాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.తన బదిలీ ప్రభుత్వ పరిపాలనలో భాగంగానే జరిగిందని.. ఇందుకు ప్రత్యేకమైన కారణాలేమీ లేవని ఆయన స్పష్టం చేశారు. ఐపీఎస్ అధికారిగా 26 ఏళ్ల సర్వీసులో 20 సార్లు బదిలీ అయ్యానని.. 17 పోస్టింగ్‌లలో పనిచేశానని చెప్పారు. మరో మూడు బదిలీల్లో బాధ్యతలు తీసుకోకుండానే మరోచోటికి బదిలీ అయిన సందర్భాలు ఉన్నాయని సజ్జనార్ గుర్తుచేసుకున్నారు. 2000 సంవత్సరంలో జనగాం ఏఎస్పీగా అటు నుంచి పులివెందుల, ఆ తర్వాత కొత్తగూడేనికి బదిలీ చేశారన్నారు.2003లోనూ నల్లగొండ ఎస్పీ నుంచి సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీగా, కడప ఎస్పీగా కూడా బదిలీ అయినట్లు గుర్తుచేసుకున్నారు. బదిలీలు ఉద్యోగ జీవితంలో సహజమని, వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం ఎక్కడ బాధ్యత అప్పగిస్తే అక్కడ తనదైన ముద్ర వేసేలా ఆ విధులపై దృష్టి సారించడం తన పద్ధతని సజ్జనర్ చెప్పారు. సీఐడీ, ఎస్ఐబీ, సీఐ సెల్, ఆర్టీసీ ఎండీగా ఇలా అనేక ఏళ్లపాటు తాను పోలీస్ యూనిఫాం లేకుండానే విధులు చేపట్టానన్నారు.

ప్రతి అంశానికీ కాలమే బదులిస్తుంది..

కొందరు కేవలం ఉనికి చాటుకోవడానికే తన పేరును, ఫొటోను వాడుకొని దుష్ప్రచారం చేస్తున్నారని.. వాళ్లు చేసే ఆరోపణల్లో వాస్తవం లేదని సజ్జనార్ కొట్టిపారేశారు. మాజీ ఐపీఎస్ అధికారి నాగేశ్వర్‌రావుతోపాటు మరికొందరు సోషల్ మీడియాలో చేస్తున్న వ్యాఖ్యలు, ప్రచారంపై మీడియా ప్రశ్నించగా సజ్జనార్ పైవిధంగా స్పందించారు. తాను ఇప్పుడు వివాదాల జోలికి వెళ్లదల్చుకోలేదని.. ప్రతి అంశానికి కాలమే సమాధానం చెబుతుందన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి నాగేశ్వర్‌రావు చేసిన ట్వీట్లపై న్యాయనిపుణులతో సంప్రదించి ముందుకు వెళ్తానని చెప్పారు. 26 ఏళ్లుగా ఐపీఎస్ అధికారి వివిధ హోదాల్లో పనిచేశానని, పోలీస్ అధికారిగా తాను ఏమిటో, ఏం చేశానో ప్రజలకు తెలుసన్నారు.

అగ్నిమాపకశాఖలో సంస్కరణలపై దృష్టి పెడతా

తెలంగాణ అగ్నిమాపకశాఖ పనితీరు మెరుగుపర్చేలా సాంకేతికత వినియోగం పెచండంతోపాటు నూతన సంస్కరణలపై దృష్టి పెట్టనున్నట్లు సజ్జనార్ తెలిపారు.

నిరుద్యోగ యువతకు అండగా కరెంట్ అఫైర్స్ పుస్తకాల పంపిణీ

- రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలి.. లేదంటే రెండు ఎమ్మెల్సీలను ఓడగొట్టాలి -- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి
- యూత్ డిక్లరేషన్ హామీలను అమలు చేయాలి.. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ న్యాయపోరాటం చేసింది
- నన్ను చట్టసభకు పంపితే పట్టభద్రులు, నిరుద్యోగుల గొంతుకగా నిలుస్తా




వరంగల్, నవంబర్ 19

నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేశ్ రెడ్డి డిమాండ్ చేశారు. నిరుద్యోగ యువతకు రెండు లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని, లేనిపక్షంలో రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రభుత్వానికి తగిన సమాధానం చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. లైబ్రరీలు, కోచింగ్ సెంటర్ల సందర్శన కార్యక్రమంలో భాగంగా గురువారం వరంగల్ రీజినల్ లైబ్రరీని సందర్శించిన రాకేశ్ రెడ్డి వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువత, విద్యార్థులతో సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడే కరెంట్ అఫైర్స్ బిట్స్ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు ఇచ్చిన రెండు లక్షల ఉద్యోగాల హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని అన్నారు. యూత్ డిక్లరేషన్‌లో పేర్కొన్న నిరుద్యోగ భృతి, ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ వంటి హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఏళ్ల తరబడి ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగులకు న్యాయం చేయాలని, వారి సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ న్యాయపోరాటం కూడా చేసిందని తెలిపారు. యువతకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

పోలీస్ ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న అభ్యర్థులకు 3.8 మీటర్ల లాంగ్ జంప్ అర్హత నిబంధన ఇబ్బందికరంగా మారుతోందని, దీనివల్ల ఎంతోమంది అభ్యర్థులు అవకాశాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. అభ్యర్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం



లాంగ్ జంప్ నిబంధనలను పునఃసమీక్షించాలని కోరారు. అలాగే ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు న్యాయం జరిగేలా భారీ సంఖ్యలో పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాలని డిమాండ్ చేశారు.గిరిజన, ఆదివాసీ యువతకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో 75 శాతం స్థానిక రిజర్వేషన్లు కల్పించాలని, గ్రూప్-1 నియామకాలు, డీఎస్సీ స్పోర్ట్స్ కోటా నియామకాలపై వస్తున్న అవకతవకల ఆరోపణలపై ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. అర్హులైన అభ్యర్థులకు అన్యాయం జరగకుండా నియామక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు అండగా ఉంటా

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు నాణ్యమైన స్టడీ మెటీరియల్ అందించాలనే ఉద్దేశంతో కరెంట్ అఫైర్స్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని రాకేశ్ రెడ్డి తెలిపారు. ఒక ఉద్యోగం సాధించేందుకు విద్యార్థులు పడుతున్న కష్టం, వారి కుటుంబాలు పెట్టుకున్న ఆశలు తనకు తెలుసన్నారు. విద్యార్థుల



విజయానికి తన వంతు సహకారం అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.

నా రాజకీయ జీవితం తెరిచిన పుస్తకం

గత 14 ఏళ్లుగా ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నానని, తన రాజకీయ జీవితం ప్రజల ముందున్న తెరిచిన పుస్తకమని అన్నారు. తనను చట్టసభకు పంపితే పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, విద్యార్థుల సమస్యలను బలంగా వినిపిస్తానని హామీ ఇచ్చారు. వారి గొంతుకగా నిలబడి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, తనకు అప్పగించిన బాధ్యతతో ఈ ప్రాంత ప్రజల గౌరవం పెరిగేలా పనిచేస్తానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకులు కొనుకటి ప్రశాంత్, పిన్నింటి విజయ్, గువ్వ రాజేష్, ఎలీషా, జన్ను విద్యా, షరీఫ్, యువజన నాయకులు పురుషోత్తం, రమేష్, రేవంత్, వంశీ రెడ్డి, వాసు, జన్ను యువరాజు, రాకేష్‌తో పాటు పలువురు నిరుద్యోగ యువత, విద్యార్థులు పాల్గొన్నారు.

బరితెగించి 'విధ్వంసం'

అమరావతి: స్థానిక సంస్థల ఎన్నికల్లో పచ్చ మూకలు బరితెగించి మరీ విధ్వంసం కొనసాగిస్తున్నాయి. నామినేషన్ల దాఖలు నుంచి ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రమాణ స్వీకారం వరకు వైఎస్సార్‌సీపీ మద్దుతుదారులకు అడుగడుగునా కూటమి రౌడీల నుంచి అడ్డంకులు ఎదురవుతున్నాయి. నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడం, పత్రాలు లాక్కుని చించివేయడం, దాడులు చేయడం, బెదిరింపులకు దిగడం వంటి ఘటనలు రాష్ట్రం లోని అనేక జిల్లాల్లో గురువారం చోటుచేసుకున్నాయి. హైకోర్టు ఆదేశాలు బేఖాతరయ్యాయి.

వేంపల్లి కేంద్రంలో విధ్వంసం

వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లి నామినేషన్ కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టీడీపీ వర్గీయులు కేంద్రంలోకి చొరబడి అధికారులను బెదిరించడంతోపాటు వైఎస్సార్‌సీపీ మద్దతు సర్పంచ్ అభ్యర్థి షబ్బీర్ నామినేషన్ పత్రాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు. కార్యాలయంలోని కంప్యూటర్లు, ప్రింటర్లు, టేబుళ్లు, కుర్చీలను ధ్వంసం చేశారు. బీటెక్ రవి చిన్నాన్న రఘునాథరెడ్డి నేతృత్వంలో ఈ హంగామా జరిగింది.

వెలమవారిపల్లెలో రాళ్లదాడి.. రెండు గంటలు నిలిచిన ప్రక్రియ

వేంపల్లి మండలం టి.వెలమవారిపల్లెలో నామినేషన్ దాఖలు చేసేందుకు వెళ్తున్న వైఎస్సార్‌సీపీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులు, ఆ పార్టీ శ్రేణులపై టీడీపీ వర్గీయులు రాళ్లు రువ్వారు. ఈ దాడితో గ్రామంలో భయాందోళనలు నెలకొనగా, నామినేషన్ల ప్రక్రియ సుమారు రెండు గంటలపాటు నిలిచిపోయింది. చక్రాయపేట మండలం నాగులగుట్టపల్లిలోనూ వరుసగా రెండో రోజు టీడీపీ వర్గీయులు రౌడీలను మోహరించి నామినేషన్లను అడ్డుకున్నారు.

అగడూరులో పెట్రో బాంబులు.. సీసీ కెమెరాలు ఆఫ్ చేసి పత్రాల చించివేత

పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం అగడూరులో నామినేషన్ల సందర్భంగా తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. సంతకొవ్వూరు, ఊడవగండ్ల, గోటూరు, అగడూరు గ్రామాల అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు వెళ్తుండగా యాదవారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ముళ్లపొదల్లో మాటువేసిన టీడీపీ వర్గీయులు పెట్రో బాంబులు, రాడ్లు, కర్రలతో దాడి చేశారు. పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టి అభ్యర్థులను నామినేషన్ కేంద్రానికి తీసుకెళ్లారు. అయినా అక్కడ కూడా దౌర్జన్యాలు ఆగలేదు. కేంద్రంలోకి చొరబడిన కొందరు సీసీ కెమెరాలను ఆఫ్ చేసి, ఆర్వో నుంచి నామినేషన్ పత్రాలను బలవంతంగా లాక్కుని చించివేశారు. ఈ ఘటనలో బీటెక్ రవి, టీడీపీ నేతలు అక్కులగారి విజయ్‌కుమార్‌రెడ్డి, దేవిరెడ్డి సంజీవరెడ్డి, కిరికిరి బాషాలు కీలక పాత్ర పోషించారు.

అన్నమయ్య జిల్లా శెట్టిపేట వద్ద రోడ్డుపై దౌర్జన్యం చేస్తున్న టీడీపీ నేతలు

సింహాద్రిపురంలో మహిళా అభ్యర్థుల పత్రాల చించివేత

సింహాద్రిపురం మండలంలోని 20 పంచాయతీలకు సంబంధించి తొలి రోజు నామినేషన్ల సందర్భంగా బలపనూరు క్లస్టర్‌లో వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులను బెదిరించడంతో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. దీనిపై ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించడంతో చవ్వారిపల్లె, హిమకుంట్ల, వై.కొత్తపల్లె అభ్యర్థులకు పోలీసు రక్షణ కల్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. అయినా గురువారం అభ్యర్థులు హేమావతి, స్వర్ణలత, గంగులమ్మలను పోలీసులు స్టేషన్‌కు తీసుకెళ్లి, అనంతరం నామినేషన్ కేంద్రం బయట వదిలేశారు. అక్కడ కాపుకాసిన టీడీపీ



నాయకులు వారి చేతుల్లోని నామినేషన్ పత్రాలను లాక్కుని చించివేశారు. పోలీసుల సమక్షంలోనే ఈ ఘటన జరిగినా అడ్డుకోలేదని బాధితులు విమర్శించారు.

సత్తెనపల్లిలోనూ అడ్డంకులు..


పెదకూరపాడు నియోజకవర్గంలో పరిషత్ ఎన్నికల సమయంలో చోటుచేసుకున్న అడ్డంకులు రెండో విడత పంచాయతీ ఎన్నికల్లోనూ కొనసాగాయి. తొలిరోజు గ్రామాల్లో నామినేషన్లు వేయకుండా అడ్డుకోవడంతో కొందరు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు గురువారం సత్తెనపల్లి ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్లు వేసేందుకు వచ్చినా అక్కడా వారికి ఇబ్బందులు తప్పలేదు. ఆర్డీవో కార్యాలయం పరిసరాల్లో టీడీపీ శ్రేణులు గుమిగూడి వైఎస్సార్‌సీపీ మద్దతుదారులను అడ్డుకున్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు, ఆర్డీవో కార్యాలయానికి వెళ్లే మార్గం,

వైఎస్సార్‌సీపీ కార్యాలయం సమీపంలోని బైపాస్ రోడ్డులోనూ గుంపులుగా తిరుగుతూ భయాందోళనలు సృష్టించారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ కొనసాగింపు

గౌడ విద్యావంతుల వేదిక మాస సమావేశంలో నిర్ణయం
జీడీపీఎస్‌తో కలిసి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణ
సీనియర్ జర్నలిస్టులు దొంతు రమేష్ గౌడ్, సప్తగిరి గౌడ్‌కు సన్మానం





హైదరాబాద్, నవంబర్ 19 మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిర్వహిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణను కొనసాగించాలని గౌడ విద్యావంతుల వేదిక (జీవీవీ) నిర్ణయించింది. హైదరాబాద్‌లోని ఫతే మైదాన్ క్లబ్‌లో ఈ నెల 18న జరిగిన వేదిక మాస సమావేశంలో ఈ మేరకు తీర్మానించారు. శ్రీ నారాయణ గురు ధర్మ ప్రచార సభ (జీడీపీఎస్), జీవీవీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ శిక్షణ ఖర్చులను రెండు సంస్థలు సమానంగా భరించనున్నాయి.

ప్రజలకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన, వైద్య సలహాలు అందించేందుకు జీడీపీఎస్‌తో కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. సీనియర్ సిటిజన్లకు ఆర్టీసీ బస్సులు, రైళ్లలో ఉచిత లేదా రాయితీ ప్రయాణ సదుపాయం కల్పించాలని, పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక రాయితీలు, ఉచిత వసతి అందించాలని సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేయాలని తీర్మానించింది. సేవా కార్యక్రమాలను విస్తరించేందుకు విద్యావంతులు, ఉన్నతాధికారులు, వివిధ రంగాల్లో నైపుణ్యం, అనుభవం ఉన్నవారిని వేదికలో సభ్యులుగా చేర్చుకోవాలని నిర్ణయించింది.

సీనియర్ జర్నలిస్టులకు సన్మానం

ఎన్‌టీవీ సీనియర్ జర్నలిస్టు, ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేష్ గౌడ్, ఆల్ ఇండియా రేడియో సీనియర్ జర్నలిస్టు, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సప్తగిరి గౌడ్‌లను వేదిక తరఫున శాలువాలతో సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. జర్నలిజం రంగానికి వారు అందిస్తున్న సేవలను, వృత్తిపరమైన నిబద్ధతను సభ్యులు అభినందించారు. విద్యావంతుల భాగస్వామ్యంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వేదిక అధ్యక్షుడు, కేంద్ర ప్రభుత్వ మాజీ డిప్యూటీ సెక్రటరీ పల్లె ఉపేందర్ గౌడ్ తెలిపారు.

సమావేశంలో దేవనార్ ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ డాక్టర్ సాయిబాబా గౌడ్, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ రఘుప్రసాద్ గౌడ్, వాణిజ్య పన్నుల శాఖ మాజీ అదనపు కమిషనర్ వై. సత్యనారాయణ గౌడ్, అనస్థీషియా విభాగం ప్రొఫెసర్ డాక్టర్ పి. ఉపేందర్ గౌడ్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మహేష్ గౌడ్, హైకోర్టు న్యాయవాది, రాష్ట్ర బార్ కౌన్సిల్ మాజీ ఉపాధ్యక్షుడు సునీల్ గౌడ్, విద్యాశాఖ మాజీ డైరెక్టర్ మస్తానయ్య గౌడ్, ప్రొఫెసర్ అమరేశ్వర్ గౌడ్, డెవలప్‌మెంట్ మేనేజర్ బొర్రా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కాళోజీ కళాక్షేత్రానికి కుడా కార్యాలయం తరలింపు

- రెండు, మూడు అంతస్తుల్లో కార్యాలయ విభాగాలు
-ఏర్పాట్లను పరిశీలించిన గుండు సుధారాణి, చాహత్ బాజ్‌పాయ్



హనుమకొండ, నవంబర్ 19 కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయాన్ని హనుమకొండ ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న భవనం నుంచి బాలసముద్రంలోని కాళోజీ కళాక్షేత్రానికి తరలించారు. కళాక్షేత్రం రెండో, మూడో అంతస్తుల్లో కుడా కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇకపై అధికారులు అక్కడి నుంచే విధులు నిర్వర్తించనున్నారు.

నూతన కార్యాలయాన్ని కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ ఛైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ సందర్శించారు. తరలింపు అనంతరం వివిధ విభాగాల్లో చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించి, కార్యాలయ నిర్వహణకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

కార్యక్రమంలో కుడా సీపీఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్‌రావు తదితర అధికారులు పాల్గొన్నారు

కష్టపడి రిగ్గింగ్ చేసినా విలువ లేకుండా పోయింది..!



అనంతపురం : స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి కుట్రలు, అరాచకం ఏ స్థాయిలో ఉన్నాయనేది తెలుగు తమ్ముళ్ల సాక్షిగా బయటపడింది. తాము ఎంతో కష్టపడి రిగ్గింగ్ చేశామనేది పేపర్లకు టీవీలకు వచ్చిందనే విషయాన్ని వారే ఒప్పేసుకుంటున్నారు. అయితే వారు రిగ్గింగ్ చేశామని ఒప్పుకోవడానికి కారణం లేకపోలేదు.

తాము అంత కష్టపడి రిగ్గింగ్ చేసినా శింగనమల ఎంపీపీ సీటులో పోరు ఉత్కంఠగా మారడమే. అనంతపురం జిల్లా శింగనమల మండలంలో టీడీపీ, వైఎస్సార్‌సీపీలకు సమానంగా ఎంపీటీసీ స్థానాలు దక్కడంతో ఎంపీపీ పీఠం ఎవరికి దక్కుతుందనే ఉత్కంఠ నెలకొన్న నేపథ్యంలో తెలుగు తమ్ముళ్ల నిజ స్వరూపం బయటకొచ్చింది.

తాము ఇంత కష్టపడి రిగ్గింగ్ చేస్తే.. వైఎస్సార్‌సీపీ ఇక్కడ వరకూ రావడం ఏమిటనేది వారి బాధ. దాంతో టీడీపీ శ్రేణులే ఆక్రోశం ఆపుకోలేక రిగ్గింగ్ చేసిన విషయాన్ని బయటపెట్టేశాయి.

శింగనమల నియోజకవర్గంలో ఎంపీపీ పదవి వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా చర్చాంశనీయంగా మారడమే కాదు.. తెలుగు తమ్ముళ్లు మీడియా సాక్షిగా మాట్లాడిన మాటలు కూడా వైరల్ అవుతున్నాయి. కష్టపడి రిగ్గింగ్ చేస్తే శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి తన అనుకూల వ్యక్తికి ఎంపీపీ సీటును అమ్ముకున్నారంటూ టీడీపీ శ్రేణులు రెచ్చిపోతున్నాయి. తమ నేత ఈశ్వర్‌రెడ్డికి ఎంపీపీ వస్తుందనుకుంటే.. దానిని తమ ఎమ్మెల్యే బండారు శ్రావణి తమకు కాకుండా చేశారని టీడీపీ శ్రేణులు ఆరోపిస్తున్నాయి.

వైసీపీ నేతలను అరెస్ట్ చేయాలి..

పులివెందుల పోలీస్ స్టేషన్ ముందు బీటెక్ రవి ధర్నా



కడప, నవంబర్ 19: వైసీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా దాడులకు పాల్పడుతున్నారని, వారిని వెంటనే అరెస్ట్ చేయాలని టీడీపీ పులివెందుల ఇన్‌చార్జి బీటెక్ రవి డిమాండ్ చేశారు. పులివెందులలోని అర్బన్ పోలీస్టేషన్ ఎదుట ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.'మున్సిపల్ ఎన్నికల సమయంలోనే వైసీపీ శ్రేణులు దాడులకు పాల్పడ్డాయి. ఆ అల్లర్లలో పోలీసులపై రాళ్లదాడులకు పాల్పడిన వారిపై నాన్ బెయిల్ కేసు నమోదు చేశారు. కానీ ఇంకా వారిని అరెస్ట్ చేయలేదు. అందుకే.. పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ కొనసాగుతున్న వేళ.. వారు మళ్లీ దాడులకు పాల్పడుతున్నారు. ఈ రోజు నామినేషన్ వేస్తున్న మా నేతలపై, కార్యకర్తలపై వైసీపీ శ్రేణులు దాడి చేసి గాయపరచాయి. బాధ్యులైన వైసీపీ నేతలను వెంటనే అరెస్ట్ చేయాలి' అని బీటెక్ రవి డిమాండ్ చేశారు. పులివెందులలో బిటెక్ రవికి మద్దతుగా నిలుస్తూ.. టీడీపీ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ధర్నాకు కూర్చున్నారు.

రహదారుల నిర్మాణాల్లో ఎక్కడ రాజీ పడొద్దు

హైదరాబాద్, నవంబర్19:

రహదారుల నిర్మాణాల్లో నాణ్యత, భద్రత, మన్నిక విషయంలో ఎక్కడ రాజీ పడొద్దని ఇంజినీర్లను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కోరారు. కాంట్రాక్టర్లు, కన్సల్టెంట్లు, ఇంజనీర్లు పూర్తి బాధ్యత తీసుకుని సంపూర్ణంగా పూర్తి చేయాలని వారికి విజ్ఞప్తి చేశారు. గురువారం హైదరాబాద్‌లో 85వ ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సమావేశాన్ని కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఇంజినీర్లకు చురకలంటించారు. ఫ్లై ఓవర్ నిర్మించాల్సిన చోట నిర్మించం, అండర్‌పాస్ ఇవ్వాల్సిన చోట ఇవ్వం, జంక్షన్ల గురించి పట్టించుకోమని వారిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.ఆ ప్రమాదాలకు మనమే బాధ్యులమని కేంద్ర మంత్రి గడ్కరీ స్పష్టం చేశారు. దీనిపై మీలో కచ్చితంగా బాధ్యతాయుతమైన ధోరణి రావాలని అన్నారు. అయితే కొంచెం కఠినంగా మాట్లాడి ఉంటే తనను క్షమించాలని ఇంజినీర్లను కోరారు. దేశ ప్రజల ప్రాణాలు కాపాడేందుకు ఐఆర్‌సీలోని ప్రతి ఇంజనీర్ నిబద్ధత, బాధ్యత, సహకారం తనకు కావాలని తెలిపారు. తెలంగాణ కోసం తన వంతుగా మీకు ఎంత సహాయం చేయగలనో అంత వరకు చేస్తానని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ భరోసా ఇచ్చారు.

స్టాలిన్‌ను ఓడించిన టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు కన్నుమూత



,చెన్నై: తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టించిన కొళత్తూరు శాసనసభ నియోజకవర్గ టీవీకే ఎమ్మెల్యే వీఎస్ బాబు (75) కన్నుమూశారు. దీర్ఘకాలిక శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్న ఎమ్మెల్యే వీఎస్ బాబు సెప్టెంబర్ 9న ఎంజీఎం ఆసుపత్రిలో చేరారు. అప్పటి నుంచి ఆయన ఐసీయూలో చికిత్స పొందుతున్నారు.

ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం గుండెపోటు రావడంతో ఈ మధ్యాహ్నం 2 గంటల 24 నిమిషాలకు మరణించారని ఆసుపత్రి మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ రాజేష్ అగర్వాల్ అధికారిక ప్రకటనలో తెలిపారు. కాగా, ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే అధినేత స్టాలిన్‌పై 8వేల 795 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.

తమిళనాడులో కొళత్తూరు అసెంబ్లీ కీలక నియోజకవర్గం. ప్రతిపక్ష డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ కంచుకోట. 2011, 2016, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో ఎంకే స్టాలిన్ వరుస విజయాల్ని సాధించారు. అయితే, ఈఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎంకే స్టాలిన్ కంచుకోటకు బీటలు వారాయి. 2011 నుండి వరుసగా మూడుసార్లు గెలిచిన స్టాలిన్ కంచుకోటను తమిళగ వెట్రి కళగం అభ్యర్థి వీఎస్ బాబు బద్దలు కొట్టారు.

22 రౌండ్ల ఓట్ల లెక్కింపు తర్వాత వీఎస్ బాబుకు 82,997 ఓట్లు (45.09%) రాగా, ఎంకే స్టాలిన్‌కు 74,202 ఓట్లు (40.32%) వచ్చాయి. వీఎస్ బాబు 8,795 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఈ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే అభ్యర్థి పి.సంతాన కృష్ణన్‌కు 18,430 ఓట్లు (10.01%) వచ్చాయి.

క్షేత్రస్థాయిలో వీఎస్ బాబు ప్రజలతో మమేకమైన తీరు, పార్టీ శ్రేణుల సమష్టి కృషితో ఆయన ఈ అనూహ్య విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన కొద్ది కాలానికే ఆయన అకాల మరణం చెందడం రాజకీయంగా తీరని లోటుగా మారింది.వీఎస్ బాబు మరణవార్తతో కొళత్తూరు నియోజకవర్గంతో పాటు టీవీకే శ్రేణులలో శోకసంద్రం నెలకొంది. సాధారణ కార్యకర్తల నుంచి నియోజకవర్గ స్థాయి నేతల వరకు ఆయన సేవలను స్మరించుకుంటున్నారు. నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన నేతగా, ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రజా ప్రతినిధిగా ఆయనకు గుర్తింపు ఉంది.

2026 ఎన్నికల ఫలితాల్లో కీలక మలుపుగా నిలిచిన కొళత్తూరు విజయం వెనుక ఉన్న నేతగా వీఎస్ బాబు పేరు తమిళనాడు రాజకీయ చరిత్రలో నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఆయన మృతి పట్ల వివిధ పార్టీల నేతలు, శ్రేణులు సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.కొళత్తూరు ఓటమితో పాటు రాష్ట్రంలో డీఎంకే అధికారం కోల్పోవడం ఎంకే స్టాలిన్ రాజకీయ ప్రస్థానంలో ఎదురుదెబ్బగా నిలిచింది ఆయన పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నప్పటికీ సభలో సభ్యత్వం లేకపోవడం, పార్టీ నేతృత్వ సమీకరణాలు వంటి కొన్ని కీలక ఇబ్బందులు, మార్పులు చోటుచేసుకున్నాయి.

జైళ్లలో అంటరానితమా: సుప్రీం కోర్టు సీరియస్



జైళ్లలో అంటరానితమా: సుప్రీం కోర్టు సీరియస్ దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని సాధారణ జైళ్లలోనూ దారుణమైన పరిస్థితి నెలకొందని సుప్రీంకోర్టు తేల్చి చె ప్పింది. ముఖ్యంగా అంటరానితనం విచ్చలవిడిగా సాగిపోతోందని ఆందోళన వ్యక్తం చేసింది. జైళ్లలో పరిస్థితులను చక్కదిద్దాలని.. విచారణ ఖైదీలు సహా.. శిక్ష పడిన వారికి మానవ హక్కులు కల్పించాలని కోరుతూ దాఖలైన పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలపై సుప్రీంకోర్టు స్పందించింది. ఈ సందర్భంగా కీలకమైన జైళ్ల మాన్యువల్‌లో -కులం- అనే కాలమ్‌ను రద్దు చేసింది. కోర్టు నిర్దోషి అని తేల్చేసినా 7ఏళ్లు జైల్లోనే మగ్గాడు.. ఈ నరకానికి పరిహారం 30లక్షలు! జైళ్లలోనూ కులాల ప్రాతిపదికన బ్రారెక్‌లు కేటాయించడం.. కులాల ప్రాతిపదికన పనులు చేయించడం ఏంటని సుప్రీంకోర్టు నిలదీసింది. ఇది మానవహక్కులను ఉల్లంఘించడంతోపాటు.. అంటరాని తనాన్ని ప్రోత్సహించడమేనని తేల్చి చెప్పింది. --ఖైదీల ంకులం ఏంటో తెలుసుకుని ఆ కులాల ప్రాతిపదికన కొందరితో మరుగుదొడ్లు కడిగిస్తున్నారు. మరికొందరితో స్కావెంజ్ పనులు చేయిస్తున్నారు. అగ్ర వర్ణాల వారితో మాత్రం వంటలు చేయిస్తున్నారు. ఇది కుల వివక్ష కాదా? అంటరాని తనం కాదా?-- అని సుప్రీం కోర్టు నిలదీసింది. అంటరానితనాన్ని నిర్మూలించాలన్న జాతి నేతల ఔచిత్యం,.. రాజ్యాంగ బద్ధమైన హక్కులు ఏమై పోయా యని ప్రశ్నించిన సుప్రీంకోర్టు.. దీనికి కారణమైన జైళ్ల మాన్యువల్‌లోని -కులం- కాలమ్‌ను రద్దు చేస్తున్న ట్టు తెలిపింది. ఇక నుంచి ఖైదీలను వారు చేసిన నేరాల ప్రాతిపదికనే ట్రీట్ చేయాలని తేల్చి చెప్పింది.

కులాల ప్రాతిపదికన కాదని పేర్కొంది. కులాల ప్రాతిపదికన ఖైదీలకు బ్యారెక్‌లు కేటాయించడాన్ని కూడా సుప్రీంకోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. కోర్టు షాకులు: మైనర్ నేరస్తుల వయోపరిమితి 18 నుంచి 16 ఏళ్లకు తగ్గించాలి! -ఇలా కులాల ప్రాతిపదికన ఖైదీలను వేరు చేసే అధికారం ఎవరు ఇచ్చారు? ఎలా వచ్చింది? అందరూ సమానులేనని రాజ్యాంగం ఘోషిస్తుంటే.. కొందరిని ఒక విధంగా మరికొందరిని మరో విధంగా ఎలా చూస్తారు? కులాల ప్రాతిపదికన ఖైదీలను వేరు చేయడం ద్వారా వారిలో మార్పు రాదు. వారికి కూడా స్వాభిమానం ఉంటుంది. దానిని అందరూ తప్పక గౌరవించాల్సిందే. ఈ విషయంలో దేశ వ్యాప్తంగా అమలయ్యేలా ఒక నిర్ణయం ప్రకటిస్తాం-- అని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ అన్నారు.

గంటా దూకుడు రాజకీయం...



గంటా దూకుడు రాజకీయం...బొత్స కూతురు ఏం చేస్తున్నట్లు ? వైసీపీ ఏరి కోరి కొన్ని అసెంబ్లీ సీట్లను వదిలేసుకుంటోందా అన్న చర్చ అయితే సొంత పార్టీలో సాగుతోంది. వైసీపీ ఒకసారి గెలిచి బలంగా ఉన్న భీమిలీ లాంటి చోట్ల స్థానిక ఎన్నికల పుణ్యమా అని బాగా బలహీనపడుతోంది అని అంటున్నారు. వారూ వీరూ అని కాకుండా వైసీపీ పునాదుల నుంచి ఉన్న వారు అంతా ఫ్యాన్ నీడ నుంచి బయటకు వచ్చి సైకిలెక్కేస్తున్నారు. దీనికి రెండు ప్రధాన కారణాలు చెబుతున్నారు. ఒకటి వైసీపీకి భీమిలీలో నేనున్నాను అని గట్టి భరోసా ఇచ్చే నాయకుడు లేకపోవడం అయితే రాజకీయ చతురత కలిగిన సిట్టింగ్ ఎమ్మెల్యే మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు వైసీపీని గట్టిగా టార్గెట్ చేయడం రెండవది. దాంతో పార్టీ పట్ల జగన్ పట్ల ఎంతో అభిమానం ఉన్న వారు సైతం ఇపుడు పార్టీ మారిపోతున్నారు.విశాఖ మరో గిఫ్ట్... కైలాసగిరికి కొత్త రోప్‌వే కండువాలు కప్పేస్తున్నారు : మూడు దశలుగా జరుగుతున్న స్థానిక ఎన్నికల పర్వంలో గత రెండు నెలల నుంచి వైసీపీకి చెందిన కీలక నాయకులు అనేక మంది టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిలో మండల పరిషత్తు అధ్యక్షులుగా చేసిన వారు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ జెడ్పీటీసీలు ఉన్నారు. వీరంతా ఒక్కటే చెబుతున్నారు. తమకు సరైన నియోజకవర్గ నాయకత్వం లేదని. అందుకే పార్టీ మారాల్సి వస్తోంది అని. నిజానికి వైసీపీకి మొదటి నుంచి భీమిలీలో నాయకులు మారుతూనే ఉన్నారు. అయితే అందరూ నాన్ లోకల్స్ కావడంతో ఎక్కడ నుంచో రిమోట్ కంట్రోల్ తో పార్టీ వ్యవహారాలను ఆపరేట్ చేస్తూ వస్తున్నారు.

దాంతో వైసీపీలో నిబద్ధత కలిగిన నాయకులు అయితే ఈ పరిణామాలను జీర్ణించుకోలేకపోతున్నారు.భీమిలీ వైసీపీ ఇంచార్జిగా రెండేళ్ళ పాటు పనిచేసిన చిన్న శ్రీను పార్టీ క్యాడర్ తో బాగానే సంబంధాలు నెరిపారు. ఇపుడు ఆయన టీడీపీలోకి మారిపోవడంతో ఆ ఎఫెక్ట్ కూడా గట్టిగాన పడుతోంది అని అంటున్నారు. ఆయన వెంట ఉన్న వారు ఇపుడు వరసగా సైకిలెక్కేస్తున్నారు అని అంటున్నారు. అదే విధంగా వైసీపీ అధినాయకత్వం కీలక నియోజకవర్గం విషయంలో సరైన నిర్ణయాలు తీసుకోక పోవడం పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న వారికి నిరాశ కలిగిస్తోంది అని అంటున్నారు. దాంతోనే ఈ వలసలు అని చెబుతున్నారు. ూశ్రీంశీ =ఘఎ - అభివృద్ధి మ్యాప్ లో భీమిలీ మారుమూల గ్రామం అందుబాటులో లేరుగా : భీమిలీ వైసీపీ ఇంచార్జిగా బొత్స అనూషను పార్టీ నియమించింది. కానీ ఆమె అందుబాటులో ఉండటం లేదు అన్నది వైసీపీ శ్రేణుల నుంచి ఫిర్యాదులు వస్తున్న విషయం. తాను రుషికొండలో నివాసం ఏర్పాటు చేసుకున్నాను అని ఆమె తొలి మీటింగులో చెప్పారు. ఆ తరువాత ఆమె విజయనగరం జిల్లాలో జెడ్పీటీసీగా పోటీ చేయడంతో సరిగ్గా మునిసిపోల్స్ పరిషత్తు ఎన్నికల్లో సరైన దిశా నిర్దేశం చేసే నాయకత్వం లేకుండా పోయింది అని అంటున్నారు.




పార్షియల్ విత్‌డ్రాయల్ రూల్స్‌ను సవరించిన ఈపీఎఫ్‌వో..

కనీస నిల్వ మొత్తం 10 శాతానికి తగ్గింపు..

ఉద్యోగులు తమ పీఎఫ్ ఖాతా నుంచి నిధులను పాక్షికంగా ఉపసంహరించుకునే విధానానికి సంబంధించిన నిబంధనలను ఈపీఎఫ్‌వో (జ్రూఖీూ) సవరించింది. ప్రస్తుతం అమలవుతున్న విధానం ప్రకారం.. ఉద్యోగులు తమ ఖాతాలోని నిధుల మొత్తంలో 25 శాతాన్ని మినహాయించి మిగిలిన దాన్ని ఉపసంహరించుకోవచ్చు. ఇప్పుడు ఈ కనీస నిల్వ మొత్తాన్ని 10 శాతానికి తగ్గించారు. అంటే పీఎఫ్ బ్యాలెన్స్ నుంచి 90 శాతం వరకు నిధులను ఉపసంహరించుకునే వెసులుబాటు కల్పించారు.అంతేగాక మిగిలిన కనీస నిల్వను విత్‌డ్రా చేసుకునేందుకు గతంలో ఉన్న నిబంధనల ప్రకారం 12 నెలలు నిరుద్యోగిగా ఉండాలి. కానీ ఆ గడువును సైతం ఇప్పుడు కేవలం 2 నెలలకు తగ్గించారు. అంటే ఉద్యోగి కేవలం రెండు నెలలు నిరుద్యోగిగా ఉంటే మిగిలిన 10 శాతం కనీస నిల్వను కూడా ఉపసంహరించుకోవచ్చు. ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ గురువారం జరిగిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.
ప్రస్తుత రూల్స్ ప్రకారం.. ఈపీఎఫ్‌లో నెలవారీగా జమయ్యే ఉద్యోగి, యజమాని వాటాల్లో 25 శాతం మొత్తాన్ని కనీస నిల్వగా ఈపీఎఫ్ఓ నిర్ణయించింది. ఈ కనీస మొత్తం మినహాయించగా మిగతా 75 శాతం నుంచి అనుమతించిన క్లెయిమ్‌ల సంఖ్య మేరకు నగదు ఉపసంహరణ చేసుకొనే వెసులుబాటు ఉంది. ఉద్యోగం మానేస్తే మాత్రం నగదు నిల్వ నుంచి 75 శాతం నిధులను వెనక్కి తీసుకోవచ్చు. తర్వాత 12 నెలలపాటు నిరుద్యోగిగా ఉంటే కనీస నిల్వ 25 శాతాన్ని కూడా తీసుకునేందుకు ఈపీఎఫ్ఓ అనుమతిస్తుంది.
కొత్త రూల్స్ ప్రకారం.. వైద్యం, విద్య, వివాహం, ఇంటి నిర్మాణం తదితర అవసరాల కోసం ఇకపై కేవలం 10 శాతం నిల్వను మినహాయించి మిగిలిన మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. ఆ మిగిలిన 10 శాతాన్ని 55 ఏళ్లు వచ్చాక ఉపసంహరించుకోవచ్చు. ఏదైనా కారణంతో ఉద్యోగం కోల్పోయి రెండు నెలలపాటు నిరుద్యోగిగా ఉన్నా ఆ పదిశాతం నిధులనూ ఉపసంహరించుకునే వెసులుబాటును ఈపీఎఫ్ఓ కల్పిస్తున్నది.

ఇంట్లోనే కండరాల పెరుగుదలకు 7 వ్యాయామాలు.. ఇవి చేస్తే చాలు..



కండరాలను బలోపేతం చేసుకోవడానికి జిమ్‌కు వెళ్లాల్సిన అవసరం లేదు. ఇంట్లోనే పుష్ అప్స్, స్క్వాట్స్, లంగ్స్ వంటి ఏడు శరీర బరువు వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా కండరాల బలం, శారీరక దృఢత్వాన్ని పెంచుకోవచ్చు. వ్యాయామాల తీవ్రతను క్రమంగా పెంచడం, సరైన ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి పొందడం కండరాల పెరుగుదలకు కీలకం.

ఏయే వ్యాయామాలు చేయాలి..

శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడానికి మన శరీర బరువునే ప్రతిఘటనగా ఉపయోగించి ఇంట్లోనే కండరాలను అభివృద్ధి చేసుకోవచ్చు. ఇందుకోసం పుష్ అప్స్ ఛాతీ, చేతుల కండరాలను బలోపేతం చేస్తాయి. బాడీ వెయిట్ స్క్వాట్స్ తొడలు, పిరుదులు, కాళ్ల కండరాలకు ఉపయోగపడతాయి. రివర్స్ లంగ్స్ కాళ్ల బలంతో పాటు శరీర సమతుల్యతను మెరుగుపరుస్తాయి. పైక్ పుష్ అప్స్ భుజాలు, చేతుల కండరాలను బలోపేతం చేస్తాయి. గ్లూట్ బ్రిడ్జెస్ పిరుదులు, నడుము కండరాలకు బలాన్నిస్తాయి. ఇన్‌వర్టెడ్ రోస్ వెన్ను, చేతుల కండరాలను అభివృద్ధి చేస్తాయి. సింగిల్ లెగ్ కాఫ్ రైజెస్ కాలి పిక్కల కండరాలను బలోపేతం చేస్తాయి. ప్రారంభంలో సులభమైన పద్ధతులతో మొదలుపెట్టి, క్రమంగా వ్యాయామాల తీవ్రతను పెంచుకోవాలి.

ఎన్ని సార్లు చేస్తే ఉత్తమం..

కండరాల పెరుగుదల కోసం వారానికి కనీసం రెండుసార్లు అన్ని ప్రధాన కండరాల సమూహాలకు వ్యాయామం చేయాలని అమెరికన్ కాలేజ్ ఆఫ్ స్పోర్ట్స్ మెడిసిన్ 2026 మార్గదర్శకాలు సూచిస్తున్నాయి. ప్రారంభకులు వారానికి రెండు నుంచి మూడు రోజులు పూర్తి శరీరానికి సంబంధించిన వ్యాయామాలు చేయవచ్చు. ఒక్కో వ్యాయామాన్ని రెండు సెట్లతో ప్రారంభించి, శక్తి పెరిగే కొద్దీ రెపిటేషన్లు, సెట్ల సంఖ్యను పెంచుకోవాలి. వ్యాయామాల మధ్య కండరాలకు తగినంత విశ్రాంతి ఇవ్వడం కూడా ముఖ్యం. ఒకే కండరాల సమూహానికి వరుస రోజుల్లో తీవ్రమైన వ్యాయామాలు చేయకూడదు.

ఇతర మార్పులు అవసరమే..

బరువులు ఉపయోగించకుండానే కండరాలను పెంచుకోవడం సాధ్యమే అయినప్పటికీ, శరీర బరువుతో చేసే వ్యాయామాలకు కొన్ని పరిమితులు ఉంటాయి. కండరాల బలం పెరిగిన తర్వాత మరింత కఠినమైన వ్యాయామ పద్ధతులు, రెసిస్టెన్స్ బ్యాండ్లు లేదా అదనపు బరువులను ఉపయోగించాల్సి వస్తుంది. కండరాల అభివృద్ధికి తగినంత ప్రోటీన్, సమతుల్య ఆహారం, సరైన నిద్ర, విశ్రాంతి అవసరం. వ్యాయామం చేస్తున్నప్పుడు సాధారణ కండరా ల అలసటకు భిన్నంగా నొప్పి కలిగితే వెంటనే ఆపి పద్ధతిని పరిశీలించాలి. గాయాలు లేదా ఇతర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు కొత్త వ్యాయామాలు ప్రారంభించే ముందు నిపుణుల సలహా తీసుకోవాలి.

షుగర్ కంట్రోల్‌లో ఉండాలంటే మీ ఆహారంలో ఇవి భాగం కావాల్సిందే..!



వయసుతో నిమిత్తం లేకుండా ఇప్పుడు అన్ని వయసుల వారికి మధుమేహం వస్తున్నది. ఈ దీర్ఘకాలిక వ్యాధి ఇంతలా పెరిగిపోవడానికి కారణం.. సమయపాలన లేని ఆహారపు అలవాట్లు నిద్రలేమి ఒత్తిళ్లతో కూడిన జీవన విధానమేనని వైద్యులు చెబుతున్నారు. అయితే ఒక్కసారి మనం షుగర్ బారిన పడ్డామంటే.. దానికితగ్గ మెడిసిన్లు (వీవఽఅఽఅవం) వాడటం ఎంత ముఖ్యమో తగిన ఆహార నియమాలు పాటించడం కూడా అంతే ముఖ్యం. లేదంటే ఒంట్లో చక్కెర స్థాయిలు పెరిగి మరిన్ని ఇబ్బందుల్లో పడటం ఖాయం. కాబట్టి మధుమేహులు తప్పకుండా తీసుకోవాల్సిన ఆహార పదార్థాలేమిటో ఇప్పుడు తెలుసుకుందాం..?

ఆకు కూరలు

షుగర్ పేషెంట్లకు అన్ని రకాల ఆకు కూరలు మంచివే. అయితే అన్నిటికంటే పాలకూర ఇంకా మంచిది. ఎందుకంటే దీనిలో కావాల్సినంత ఫైబర్ ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారం వెంటనే జీర్ణం కాకుండా చూస్తుంది. దీనివల్ల ఆహారంలోని చక్కెరలు ఒకేసారి రక్తంలో కలువకుండా ఉంటాయి. షుగర్ లెవల్స్ అకస్మాత్తుగా పెరిగే అవకాశం ఉండదు.

కాయగూరలు

ఇక కాయగూరల విషయానికొస్తే మధుమేహం ఉన్నవారు టమాట, వంకాయ, బీరకాయ, గోకరకాయ, చిక్కుడుకాయ, బెండకాయ, క్యాబేజి, కాలీఫ్లవర్, బ్రకోలి, దోసకాయ, మునగకాయ, సొరకాయ లాంటివి ఎక్కువగా తీసుకోవాలి. అయితే వీటన్నిటికంటే టమాటాలు చాలా మంచివి. వీటిలో కేలరీలు తక్కువ. పైగా జ విటమిన్ ఉంటుంది. సాధారణంగా డయాబెటిస్ ఉన్నవారికి కంటి సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి టమాటాల్లో ఉండే విటమిన్-ూ కంటి చూపును మెరుగుపరుస్తుంది.

బ్రకోలి

డయాబెటిస్ ఉన్నవారికి బ్రకోలీ కూడా మంచి ఆహారం. దీనిలో కార్బోహైడ్రేట్స్ తక్కువగా ఉంటాయి. ఫైబర్‌తోపాటు విటమిన్-ూ, జ, ఖ ఉంటాయి. దాంతో ఇది మన రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. బ్రకోలీలో గుండె సమస్యలు రాకుండా చేసే యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇది శరీరంలో వేడిని కూడా తగ్గిస్తుంది.

పప్పు దినుసులు

షుగర్ పేషెంట్ల ఆహారంలో పప్పు దినుసులు ఎక్కువగా ఉండేలా చూడాలి. పప్పు దినుసుల నుంచి లభించే ప్రొటీన్‌లు మాంసాహారంలో లభించే ప్రొటీన్‌ల కంటే మేలైనవి. ఇవి ప్రొటీన్లతోపాటు ఫైబర్స్‌ను కూడా అధికంగా కలిగి ఉంటాయి. ఈ రెండు పదార్థాలు రక్తంలోని చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంచుతాయి.

చేపలు

మధుమేహం ఉన్నవారు చేపలు తింటే చాలా మంచిది. హెర్రింగ్, సార్డైన్, సాల్మన్, అల్బకోర్, ట్యూనా, మాకేరాల్ వంటి చేపల్లో ఒమేగా-3 ఫాటీ ఆమ్లాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి గుండె, రక్తనాళాల ఆరోగ్యాన్ని పెంచుతాయి. అందుకే షుగర్ పేషెంట్లు వారంలో ఒక్క రోజైనా చేపలను తింటే మంచిది. అయితే వేపుళ్ల రూపంలో కాకుండా, ఉడికించి తినడం ఉత్తమం.

ఓట్స్, బెర్రీస్

ఇవి శరీరంలోని చెడు కొవ్వులను తగ్గించి, రక్తంలోని చక్కెర స్థాయిలను సాధారణ స్థితిలో ఉంచే ఆరోగ్యవంతమైన ఫైబర్‌ను కలిగి ఉంటుంది. ప్లెయిన్ ఓట్స్ తక్కువ చక్కెరలను కలిగి ఉండి, నెమ్మదిగా జీర్ణమవుతాయి. బెర్రీస్ తక్కువగా కార్బోహైడ్రేట్లను కలిగి ఉంటాయి. దాంతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరగకుండా అదుపులో ఉంటాయి.

చలికాలంలో శ్వాసకోశ సమస్యల పట్ల జాగ్రత్త..



దేశ రాజధాని ఢిల్లీతోపాటు ఉత్తర భారతదేశంలోని పలు ప్రాంతాల్లో వాయు కాలుష్యం తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఊపిరితిత్తుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం అవసరమని వైద్యులు సూచిస్తున్నారు. పీఎం2.5 సూక్ష్మ ధూళి కణాలు, వాహనాల పొగ, నిర్మాణ పనుల నుంచి వెలువడే ధూళి, ఇంట్లో వచ్చే పొగ వంటి కాలుష్య కారకాలు శ్వాసకోశ ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తాయి. మాస్కులు ధరించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లడం తగ్గించడంతోపాటు శ్వాస వ్యాయామాలు, క్రమం తప్పని శారీరక శ్రమ, తగినంత నీరు తాగడం వంటి అలవాట్లు ఊపిరితిత్తుల పనితీరుకు తోడ్పడతాయి. శ్వాస వ్యాయామాలు..రోజూ ఐదు నుంచి పది నిమిషాల పాటు డయాఫ్రాగ్మాటిక్ బ్రీతింగ్, అంటే పొట్ట ద్వారా శ్వాస తీసుకోవడం, పెదవులను కొద్దిగా మూసి నెమ్మదిగా గాలి వదిలే పద్ధతిని సాధన చేయాలి. అనులోమ విలోమం వంటి ప్రాణాయామాలను కూడా సౌకర్యవంతమైన వేగంతో చేయవచ్చు. ఇవి శ్వాసపై నియంత్రణ పెంచేందుకు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిని తగ్గించేందుకు సహాయపడతాయి. అయితే ఆస్తమా, సీఓపీడీ వంటి సమస్యలున్నవారు వైద్యుల సలహా మేరకే వ్యాయామాలు చేయాలి. రోజుకు సుమారు 30 నిమిషాల నడక, సైక్లింగ్ వంటి శారీరక కార్యకలాపాలు శరీర సామర్థ్యాన్ని పెంచుతాయి. కానీ బయట కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు వ్యాయామం చేయడం వల్ల ఎక్కువ మొత్తంలో కలుషిత గాలి ఊపిరితిత్తుల్లోకి వెళ్లే ప్రమాదం ఉంటుంది. అందుకే ఏక్యూఐ స్థాయిలని చూసుకుని, కాలుష్యం అధికంగా ఉన్న రోజుల్లో ఇంట్లోనే వ్యాయామం చేయడం మంచిది.
నీరు తాగాలి..

మార్కెట్‌లో బుల్ జోరు



నవంబర్ 19: దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం (నవంబర్ 19) భారీ లాభాలతో కదం తొక్కాయి. రోజంతా సానుకూల ధోరణిలో సాగిన సూచీలు, ట్రేడింగ్ ముగిసే సమయానికి సరికొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ (ఖీవీజ+) రంగాల షేర్లలో భారీగా కొనుగోళ్లు జరగడంతో బీఎస్ఈ సెన్సెక్స్ దాదాపు వెయ్యి పాయింట్ల మేర ఎగబాకగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ కీలకమైన 25,500 మార్కును దాటి స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ క్రితం ముగింపు 82,031.81తో పోలిస్తే ఈరోజు 82,074.16 వద్ద లాభాలతో ప్రారంభమైంది. ఆరంభంలో ఒక దశలో 81,698.63 కనిష్ఠ స్థాయికి చేరినప్పటికీ, ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. ఇంట్రాడేలో 83,043.87 గరిష్ఠ స్థాయిని తాకి, చివరకు 989.94 పాయింట్లు (1.21%) లాభపడి 83,021.75 వద్ద స్థిరపడింది.ఎన్ఎస్ఈ నిఫ్టీ (చీఱట్ఎ 50): నిన్నటి ముగింపు 25,227.95 కాగా, ఈరోజు 25,186.80 వద్ద స్వల్ప నష్టాలతో మొదలైంది. కనిష్ఠంగా 25,104.80 స్థాయిని తాకిన తర్వాత క్రమంగా పుంజుకుని, గరిష్ఠ స్థాయి 25,514.30 వద్ద (286.35 పాయింట్లు / 1.14శాతం లాభంతో) ముగిసింది.



కృతి, కీర్తిలతో కలిసి రజినీకాంత్‌గా మారిన అనిల్ రావిపూడి..!

కృతి, కీర్తిలతో కలిసి రజినీకాంత్‌గా మారిన అనిల్ రావిపూడి..! ప్రమోషన్స్ అంతే చాలు అనిల్ రావిపూడి ముందుంటారు. సంక్రాంతి సినిమాల సందడి మొదలవ్వడానికి ఇంకా సమయం ఉన్నప్పటికీ దర్శకుడు అనిల్ రావిపూడి మాత్రం అప్పుడే ప్రచార కార్యక్రమాలను మొదలుపెట్టేశారు. విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్ రామ్ హీరోలుగా ఆయన తెరకెక్కిస్తున్న మల్టీస్టారర్ మూవీ 'జనవరి 12 విడుదల'. ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే సినిమా విడుదలకు ముందే అనిల్ రావిపూడి తనదైన స్టైల్‌లో ప్రమోషన్స్‌తో సందడి చేస్తున్నారు. ూశ్రీంశీ =ముఎ - వెంకటేష్ చిత్రంలో నటించొద్దని చెప్పారు! ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అనిల్ రావిపూడి చేసిన ఓ పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. సూపర్ స్టార్ రజినీకాంత్ నటించిన క్లాసిక్ మూవీ దళపతిలోని ఓ పాపులర్ సీన్‌ను ఆయన రీక్రియేట్ చేశారు. ఇందులో హీరోయిన్ కృతి శెట్టి కూడా పాల్గొన్నారు. ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ ఇవ్వడానికి ఈ సరదా వీడియోను రూపొందించారు. ఈ వీడియోలో అనిల్ రావిపూడి, కృతి శెట్టి చేసిన సందడి ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే ఈ ప్రమోషనల్ వీడియోలో మరో ఆసక్తికరమైన విషయం కూడా ఉంది. సినిమా హీరోయిన్లు కీర్తి సురేష్, కృతి శెట్టి ఇద్దరూ కలిసి కనిపిస్తూ సరదాగా మాట్లాడుకున్నారు. ప్రమోషన్స్ అంటే అనిల్ రావిపూడి ప్రతిచోటా వచ్చేస్తున్నారనే అర్థం వచ్చేలా ఫన్నీగా కామెంట్స్ చేశారు. అంతేకాదు, ఇది తమ గర్ల్స్ సాంగ్ అంటూ చిన్న స్టెప్‌తో సందడి - కీర్తి పెర్ఫామెన్స్‌కు దర్శకుడు కదిలిపోయి.. ూఒజవతీఅంపఎవత్ ఈ వీడియో చూసిన నెటిజన్లు కూడా తమదైన శైలిలో స్పందిస్తున్నారు. అనిల్ రావిపూడి సినిమా ప్రమోషన్స్‌లో కూడా కామెడీని వదలడం లేదని కామెంట్స్ చేస్తున్నారు. సినిమా విడుదలకు ఇంకా చాలా సమయం ఉన్నప్పుడే ఈ స్థాయిలో సందడి చేస్తుంటే, రిలీజ్ సమయానికి ఇంకెన్ని కార్యక్రమాలు ప్లాన్ చేస్తారో అని ఆసక్తి చూపిస్తున్నారు. నవంబర్ 20 నుంచి ఈ సినిమా పాటల ప్రమోషన్స్ ప్రారంభం కానున్నాయి.



చైతూ గురించి మీనాక్షి ఇంట్రస్టింగ్ కామెంట్స్

'వృషకర్మ'లో తొలిసారి నాగ చైతన్యతో కలిసి నటిస్తున్న మీనాక్షి చౌదరి.. ఆయన సింప్లిసిటీ, డౌన్ టు ఎర్త్ పర్సనాలిటీపై ప్రశంసలు కురిపించింది. ఎన్ని రీటేక్స్ అయినా విసుగు చూపకుండా, తోటి నటీనటులకు కంఫర్ట్ ఇస్తారని తెలిపింది. కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా డిసెంబర్ 4న విడుదల కానుంది.

చైతూ గురించి మీనాక్షి ఇంట్రస్టింగ్ కామెంట్స్ నాగ చైతన్య హీరోగా కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో రూపొందిన 'వృషకర్మ' రిలీజ్‌కి అంతా రెడీ అయింది. కొన్ని కారణాల వల్ల కాస్త ఆలస్యం అయిన ఈ సినిమాను డిసెంబర్ 4, 2026న విడుదల చేయబోతున్న విషయం తెల్సిందే. నాగ చైతన్య కెరీర్ ప్రస్తుతం ఫుల్ స్వింగ్‌లో ఉన్న సమయంలో ఈ సినిమా విడుదల కాబోతున్న నేపథ్యంలో అంచనాలు భారీగా ఉన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఈ సినిమాను దర్శకుడు విభిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందించినట్లు మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాలో నాగ చైతన్య కి జోడీగా మీనాక్షి చౌదరి నటించడం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. వరుస విజయాలు దక్కిన సమయంలో అనూహ్యంగా సైలెంట్ అయిన మీనాక్షి చౌదరి మళ్లీ ఇప్పుడు వృషకర్మ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

'గెలుపు జోష్‌'లో ఉన్న సౌతాఫ్రికాకు భారీ షాక్



బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టెస్టులో ఘనవిజయం సాధించి మంచి జోష్‌లో ఉన్న దక్షిణాఫ్రికా జట్టుకు భారీ షాక్ తగిలింది. సెంచూరియన్ వేదికగా జరగనున్న రెండో టెస్టుకు సఫారీ కెప్టెన్ టెంబా బవుమా గాయం కారణంగా దూరమయ్యాడు.మొదటి టెస్టులో బ్యాటింగ్ చేస్తుండగా బవుమా కాలి పిక్క కండరాలు పట్టేశాయి. నొప్పితో విలవిల్లాడిన అతడు బ్యాటింగ్ మధ్యలోనే రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఆ తర్వాత మళ్లీ ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చినప్పటికీ, వికెట్ల మధ్య కుంటుతూనే పరుగులు తీశాడు. దీంతో రెండో ఇన్నింగ్స్‌లో బవుమా ఫీల్డింగ్‌కు కూడా రాలేదు.

అతడి గాయం కాస్త తీవ్రమైనది కావడంతో దాదాపు రెండు వారాల పాటు విశ్రాంతి తీసుకోవాలని ప్రోటీస్ వైద్య బృందం సూచించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే బవుమా సెంచూరియన్ టెస్టుకు దూరమయ్యాడు. అతడి గైర్హాజరీలో వైస్ కెప్టెన్ ఐడెన్ మార్క్‌రమ్ మరోసారి సఫారీ జట్టును నడిపించేందుకు సిద్ధమయ్యాడు.

పడిక్కల్, పంత్ కొంపముంచేశారు!..

కెప్టెన్ ఆగ్రహం.. వీడియో

తొలి టెస్టులో జోరు మీదున్న భారత బౌలర్లకు కొరకరాని కొయ్యగా మారి ఇబ్బంది పెట్టారు న్యూజిలాండ్ బ్యాటర్లు హెన్రీ నికోల్స్, గ్లెన్ ఫిలిప్స్. కేవలం డెబ్భై పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడిన కివీస్‌ను అనూహ్య రీతిలో పటిష్ట స్థితికి చేర్చారు.

బుమ్రాకు మూడు వికెట్లు

కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27లో భాగంగా రెండు మ్యాచ్‌లు ఆడేందుకు భారత జట్టు న్యూజిలాండ్‌కు వెళ్లింది. ఈ క్రమంలో కివీస్- భారత్ జట్ల మధ్య గురువారం తొలి టెస్టు మొదలైంది. టాస్ గెలిచిన టీమిండియా తొలుత బౌలింగ్ ఎంచుకోగా.. మొదటి రోజు ఆట ముగిసేసరికి న్యూజిలాండ్ 82 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 243 పరుగులు చేసింది

ఆరంభంలో భారత ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా మూడు వికెట్లతో చెలరేగగా.. అన్షుల్ కాంబోజ్, ఆకాశ్ దీప్ చెరో వికెట్ పడగొట్టారు. ఫలితంగా మార్నింగ్ సెషన్‌లో న్యూజిలాండ్ డెబ్భై పరుగులకే సగం వికెట్లు కోల్పోయింది. అయితే, వన్‌డన్ బ్యాటర్ హెన్రీ నికోల్స్ భారత పేసర్లకు చుక్కలు చూపించాడు.




లడ్డూ లాంటి క్యాచ్ జారవిడిచారు

జిడ్డులా క్రీజులో పాతుకుపోయి శతకం (221 బంతుల్లో 113 నాటౌట్) పూర్తి చేసుకున్నాడు. అయితే, 102 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉన్నపుడు.. నికోల్స్‌ను అవుట్ చేసేందుకు భారత్‌కు మంచి అవకాశం లభించింది. కివీస్ ఇన్నింగ్స్‌లో 74వ ఓవర్లో భారత పేసర్ ప్రసిధ్ కృష్ణ బంతితో రంగంలోకి దిగగా.. మూడో బంతిని నికోల్స్ ఎదుర్కొన్నాడు.ఈ క్రమంలో పుల్ షాట్‌కు యత్నించి నికోల్స్ విఫలం కాగా.. బ్యాక్‌వర్డ్ స్క్వేర్ లెగ్ వద్ద ఫీల్డింగ్ చేస్తున్న దేవదత్ పడిక్కల్.. బంతిని అందుకునేందుకు ముందుకు వచ్చాడు. మరోవైపు.. వికెట్ కీపర్ రిషభ్ పంత్ కూడా క్యాచ్ పట్టే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో పడిక్కల్ కాస్త నెమ్మదించగా.. అతడిని చూసి పంత్ కూడా ఆగిపోయాడు.

'ూ100 గ్రేటెస్ట్ మూవీ స్టార్స్' జాబితాలో షారుఖ్ ఖాన్..

టాప్-3లో నిలిచిన బిగ్గజాలు వీరే!



ప్రముఖ అంతర్జాతీయ ఎంటర్‌టైన్‌మెంట్ మ్యాగజీన్ 'వెరైటీ' విడుదల చేసిన 'ది 100 గ్రేటెస్ట్ మూవీ స్టార్స్ ఆఫ్ ఆల్‌టైమ్' పతిష్ఠాత్మక జాబితాలో బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ చోటు సంపాదించుకున్నారు. ఈ జాబితాలో ఆయన 92వ స్థానాన్ని సొంతం చేసుకున్నట్లు వెరైటీ తెలిపింది. ఇక షారుఖ్ ఈ జాబితాలో నిలిచిన ఏకైక భారతీయ నటుడు కావడం విశేషం. ప్రపంచ సినిమా చరిత్రలో అత్యంత ప్రభావశీలమైన, గొప్ప తారల సరసన ఆయన నిలవడం భారత సినీ అభిమానుల్లో ఆనందాన్ని నింపుతోంది. మూడు దశాబ్దాలకు పైగా సినీ ప్రస్థానంలో ఎన్నో చిరస్మరణీయ చిత్రాలతో ప్రేక్షకులను అలరించిన షారుఖ్ ఖాన్, అంతర్జాతీయ స్థాయిలోనూ తనదైన స్టార్‌డమ్‌ను కొనసాగిస్తున్నారు. హాలీవుడ్ బిగ్గజ తారలతో పాటు ఈ జాబితాలో ఆయన పేరు కనిపించడం విశేషం. రొమాంటిక్ డ్రామాలు, యాక్షన్ థ్రిల్లర్లు, భావోద్వేగ చిత్రాల ద్వారా కోట్లాది మంది అభిమానుల మనసులను గెలుచుకున్న షారుఖ్, కేవలం నటనతోనే కాకుండా తన మాట తీరు, వ్యక్తిత్వంతోనూ గ్లోబల్ ఐకాన్‌గా ఎదిగారు.

ఇక ఈ జాబితాలో 1950ల నాటి గ్లామరస్ తార మార్లిన్ మన్రోకు తొలి స్థానం దక్కింది. రెండో స్థానంలో అలనాటి ప్రముఖ నటుడు హంఫ్రీ బొగర్ట్, మూడో స్థానంలో సుప్రసిద్ధ హాస్య నటుడు చార్లీ చాప్లిన్ నిలిచారు.ఈ అరుదైన ఘనతపై షారుఖ్ ఖాన్ అభిమానులు సోషల్ మీడియాలో హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు. 'కింగ్ ఆఫ్ బాలీవుడ్'కు ఇది మరో గర్వకారణమైన క్షణమని పోస్టులు పెడుతున్నారు. ప్రపంచ సినిమా దిగ్గజాల జాబితాలో 92వ స్థానంతో షారుఖ్ ఖాన్‌కు చోటు దక్కడం భారత సినిమా కీర్తిని మరోసారి అంతర్జాతీయ వేదికపై నిలబెట్టింది.